@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సంపుటి : 2
సంచిక : 260
బుధవారం 30 సెప్టెంబర్ 2026
పేజీలు : 8 వెల : 5/-




తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# సామాన్యులకు తీపికబురు



- రైతుబజార్లలో రూ.35కే కిలో ఉల్లి
- ధరల స్థిరీకరణలో భాగంగా సబ్సిడీ ధరకు ఉల్లిపాయలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఉల్లి ధరల నియంత్రణపై ప్రభుత్వం దృష్టి
- రైతు బజార్లలో కిలో ఉల్లి రూ. 35కే విక్రయం
- మొదటి దశలో విజయవాడలో రేపటి నుంచి అమ్మకాలు
- కుటుంబానికి నెలకు 2 కిలోల చొప్పున పంపిణీ

**అమరావతి**

మార్కెట్లో ఉల్లి ధరలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులకు తీపికబురు అందించింది. ధరల స్థిరీకరణలో భాగంగా సబ్సిడీ ధరకు ఉల్లిపాయలను అందించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. రైతు బజార్లలో కిలో ఉల్లిపాయలను కేవలం రూ. 35కే విక్రయించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. సబ్సిడీ ఉల్లి విక్రయాలను - మిగతా3లో



## మహిళలను ఇళ్లలో బంధించడం సమస్యకు పరిష్కారం కాదు

- జెన్‌జీ గళం విప్పాలి: రాహుల్
- మహిళలకు మరింత భద్రత కల్పించాలని నిరసనలు చేస్తున్న విద్యార్థులు
- వారికి మద్దతు తెలిపిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- జెన్‌జీ యువతులు ఈ నిరసనల్లో పాల్గొనాలని పిలుపు

# సంక్షేమం, అభివృద్ధి మా మంత్రం



- పల్లె పండుగ 3.0 ప్రారంభం.. గ్రామాలకు రూ.11,085 కోట్లు: సీఎం చంద్రబాబు
- ఉదయగిరిలో 'పల్లె పండుగ-3' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రోడ్ల అభివృద్ధికి రూ.1,185 కోట్లు కేటాయించినట్లు ప్రకటన
- గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనతో తమ రెండేళ్ల పాలనను పోల్చిన ముఖ్యమంత్రి
- వెలిగొండ ఫేజ్-2 పూర్తితో పాటు ఉదయగిరి ప్రాంతానికి పలు ప్రాజెక్టులు మంజూరు
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే ఎన్డీయే ప్రభుత్వ మంత్రమని స్పష్టీకరణ

**నెల్లూరు**

రాష్ట్రంలోని పల్లెల్లో నవోదయానికి నాంది పలుకుతూ ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'పల్లె పండుగ-3' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం రామాపురంలో జరిగిన సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన కోసం రూ.11,085 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు సీఎం - మిగతా3లో

## గత ప్రభుత్వంతో పోలిస్తే పది రెట్ల అభివృద్ధి

- చంద్రబాబు విజన్, మోదీ సహకారంతో గ్రామీణ ప్రగతి పరుగులు పెడుతోంది
- 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం
- రూ.1.30 లక్షల కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడతామన్న పవన్

## దేశవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో ఎన్ఐఏ సోదాలు




- ఆరుగురు అరెస్ట్- కీలక పత్రాలు, ఫోన్లు స్వాధీనం
- ఆరుగురు అనుమానితులను అరెస్ట్ చేసినట్లు చెప్పిన జాతీయ దర్యాప్తు సంస్థ
- ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లతో సహా అనేక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడి

# సాంకేతికత, నైపుణ్యాలతోనే దేశాభివృద్ధి సాధ్యం



- అమెరికాకు 100 ఏళ్లు పట్టింది, భారత్‌కు 20 ఏళ్లు చాలు
- విజయవాడలో జరిగిన మిషన్ కర్మయోగి వర్క్‌షాప్
- ఉద్యోగుల సామర్థ్య పెంపులో ఏపీకి జాతీయ స్థాయిలో తొలి ర్యాంక్
- విజేతలకు అవార్డులు అందజేసి ప్రసంగించిన సీఎం చంద్రబాబు
- రెండో స్థానంలో కర్ణాటక, మూడో స్థానంలో ఒడిశా

**అమరావతి**

అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి అమెరికాకు వందేళ్లు పడితే, ఆసియా దేశాలకు ఆరు నుంచి ఏడు దశాబ్దాలు పడితే, చైనాకు 45 ఏళ్లు పట్టిందని, కానీ నేటి భారత్‌కు ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి 20 ఏళ్లు చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. సరైన నాయకత్వం, సాంకేతికత, అపారమైన యువశక్తితో ఈ అద్భుతాన్ని సాధించగల సత్తా భారత్‌కు ఉందని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో మంగళవారం జరిగిన 'మిషన్ కర్మయోగి' వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఒడిశా, పుదుచ్చేరి రాష్ట్రాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచడంలో (కెపాసిటీ - మిగతా3లో



# వివేకా హత్య కేసులో లబ్ధిదారుడు జగనే

- వివేకా హత్య కేసులో అంతిమ లబ్ధిదారుడు జగనేనన్న మంత్రి అనగాని
- ఈడీ, సీబీఐ విచారణతో భయపడే ధర్నాల డ్రామాలు ఆడుతున్నారని ఆరోపణ
- డైవర్షన్ రాజకీయాలు మాని నిజాలు చెప్పాలని జగన్‌కు డిమాండ్
- ఉపాధ్యాయుడి మరణంపైనా వైసీపీ శవ రాజకీయం చేస్తోందని విమర్శ
- సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ

**మంగళగిరి**

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అసలైన, అంతిమ లబ్ధిదారుడు మాజీ ముఖ్యమంత్రి జగనేనని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఈడీ, సీబీఐ దర్యాప్తు ముమ్మరం కావడంతో తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదులుతున్నాయని, అందుకే ప్రజల దృష్టిని మళ్లించేందుకు - మిగతా3లో

## 'తరంగ్ శక్తి' విన్యాసాల్లో అమెరికా ఏఫ్-35 యుద్ధ విమానాలు ఎంట్రీ



- హర్షం వ్యక్తం చేసిన యూఎస్ ఎంబసీ
- సెప్టెంబర్ 26-అక్టోబర్ 12 వరకు రాజస్థాన్‌లో 'తరంగ్ శక్తి' విన్యాసాలు
- ఈ సైనిక విన్యాసాల్లో యూఎస్‌కు చెందిన ఏఫ్-35 యుద్ధ విమానాలు అరంగేట్రం




## భారత్- చైనా మధ్య సంబంధాలు గతంతో పోలిస్తే మెరుగ్గా ఉన్నాయి

- సరిహద్దు సమస్యలు పరిష్కారం కావడంతో ఇరు దేశాల సంబంధాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని వెల్లడి
- న్యూయార్క్‌లో 'ఆసియా సొసైటీ'లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్




## మోదీ రాజీనామా చేయాలి

- సీఈసీని వెంటనే తొలగించాలి: కాంగ్రెస్ డిమాండ్
- ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు
- ఎస్ఐఆర్‌ను వెంటనే నిలిపివేయాలని సీడబ్ల్యూసీ డిమాండ్
- తొలగించిన 13.30 కోట్ల ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని కోరిన కాంగ్రెస్
- దేశవ్యాప్తంగా శాంతియుత ఆందోళనలు చేపడతామని ప్రకటన

# మోదీ రాజీనామా చేయాలి

ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితాలో మార్పులపై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో మండిపడింది. ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై ప్రధానికి పూర్తి సమాచారం ఉందని, ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాల్సిన బాధ్యత ఆయనపై ఉందని అన్నారు. ప్రధాని పదవిలో కొనసాగేందుకు మోదీకి నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు. మంగళవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, ప్రియాంక గాంధీ వాద్రా తదితరులు హాజరయ్యారు. దాదాపు రెండున్నర గంటల పాటు జరిగిన సమావేశంలో ఎన్నికల సంఘం, ఓటర్ల జాబితా, ఎస్ఐఆర్‌పై ప్రధానంగా చర్చించారు. మొత్తం 68 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

**'సీఈసీని తొలగించాలి'**

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. సీఈసీకి ఇకపై నైతిక, సంస్థాగత అధికారం లేదని సీడబ్ల్యూసీ తీర్మానంలో పేర్కొంది. ఎస్ఐఆర్‌ను వెంటనే నిలిపివేయాలని కూడా కోరింది. ఎస్ఐఆర్ ద్వారా ఓటర్ల జాబితాలో పెద్ద సంఖ్యలో పేర్లు తొలగించారని కాంగ్రెస్ ఆరోపించింది. తొలగించినట్లు చెబుతున్న 13 కోట్ల 30 లక్షల మంది ఓటర్ల పేర్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కోరింది.

**'మ్యాచ్ ఫిక్సింగ్ ఎన్నికలు'**

ఎన్నికల సంఘం, ప్రధాని-హోంమంత్రి వ్యవస్థ మధ్య మ్యాచ్‌ఫిక్సింగ్ జరుగుతోందని జైరాం రమేశ్ ఆరోపించారు. దేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగడం లేదని అన్నారు. ఎన్నికలపై రాహుల్ గాంధీ గతంలో లేవనెత్తిన అంశాలు ఇప్పుడు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయని చెప్పారు. హరియాణా, కర్ణాటక, మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించి రాహుల్ గాంధీ గతంలో పలు ప్రశ్నలు




లేవనెత్తారని జైరాం రమేశ్ తెలిపారు. గత 18–19 నెలలుగా ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అంశాలపై రాహుల్ గాంధీ ఆధారాలను ప్రజల ముందు ఉంచుతున్నారని చెప్పారు.

ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలు, ఆదేశాలపై గత పది నెలల్లో పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఓ మీడియా కథనం పేర్కొంది. ఈ అంశాన్ని కూడా కాంగ్రెస్ సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చించింది. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు క్యాబినెట్ కార్యదర్శికి తమ అభిప్రాయాలను తెలియజేశారని కేసీ వేణుగోపాల్ అన్నారు. ఈ విషయం ప్రధాని దృష్టికి కూడా వెళ్లిందని చెప్పారు.

ఎన్నికల సంఘం అంతర్గత వ్యవహారాలపై ప్రధానికి సమాచారం ఉన్నందున, ఈ విషయంలో ఆయన జోక్యం చేసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. జ్ఞానేశ్ కుమార్ చర్యలు ప్రధాని నరేంద్ర మోదీ సమ్మతి లేకుండా జరిగే అవకాశం లేదని ఆరోపించారు. అయితే ఎన్నికల సంఘం మాత్రం తమ నిర్ణయాలన్నీ చట్టపరమైన ప్రక్రియ ప్రకారమే జరుగుతున్నాయని చెబుతోంది. ఒక సంస్థలో నిర్ణయాలు తీసుకునే సమయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడం సాధారణమేనని స్పష్టం చేసింది. ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలకు చట్టపరమైన ఆధారం ఉందని పేర్కొంది.

**దేశవ్యాప్తంగా నిరసనలు**

ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ ఇకపై దేశవ్యాప్తంగా ఉద్యమించాలని నిర్ణయించింది. పార్లమెంట్‌లో, కోర్టుల్లో, ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని సీడబ్ల్యూసీ తీర్మానంలో పేర్కొంది. శాంతియుతంగా, కానీ తీవ్ర స్థాయిలో దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై బుధవారం కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు సమావేశం కానున్నాయి. ఆ సమావేశంలో తదుపరి కార్యాచరణపై ఉమ్మడి నిర్ణయం తీసుకోనున్నట్లు కాంగ్రెస్ తెలిపింది.

# దేశవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో ఎన్ఐఏ సోదాలు

అసోం, బంగాల్, కేరళ రాష్ట్రాల్లోని 16 ప్రాంతాల్లో జాతీయ దర్యాప్తు సంస్థ మంగళవారం సోదాలు చేపట్టింది. 'జమాత్-ఉల్-ముజాహిదీన్ బంగ్లాదేశ్' (జేఎంబీ)కు అనుబంధంగా ఉన్న 'ఇమామ్ మహ్మూదర్ కఫిలా' కు సంబంధించిన ఉగ్రవాద కుట్ర, అసోంలో యువతను తీవ్రవాద భావజాలం వైపు మళ్లింపుపై ఈ సోదాలు నిర్వహించింది. మొత్తం 16 ప్రాంతాల్లో 10 అసోంలో, 5 బంగాల్‌లో ఒకటి కేరళలో ఉన్నాయి. విచారణ కోసం అసోంలోని బార్పేట జిల్లాకు చెందిన ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపింది. అరెస్టు అయిన వారి వద్ద నుంచి ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లతో సహా అనేక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఐఎంకే పన్నిన ఉగ్రవాద కుట్రకు సంబంధించి 11 మంది నిందితులపై ఎన్ఐఏ అభియోగాలు నమోదు చేసిన మూడు నెలల తర్వాత సోదాలు నిర్వహించింది. అసోంలోని బార్‌పేట జిల్లాలో, ఆజాద్ నగర్ నిచుకా ప్రాంతాల్లోని పలు చోట్ల ఎన్ఐఏ సోదాలు నిర్వహించింది. విచారణ కోసం అస్సాంలోని బార్పేట జిల్లాకు చెందిన ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపింది. అరెస్టు అయిన వారిని సోర్భోగ్‌కు చెందిన ఫరూక్ అబ్దుల్లా, జాకీర్ హుస్సేన్, చాంద్‌బార్ అలీ, బార్పేట రోడ్‌కు చెందిన ముస్తఫిజుర్ రెహమాన్, నిషుకాకు చెందిన యాకూబ్ అలీ, హౌలీలోని జషిహతిపరా గ్రామానికి చెందిన రకీబుల్ ఇస్లాంలుగా గుర్తించారు. ఈ ఆపరేషన్ సమయంలో అనేక కీలకమైన పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.

మరోవైపు బంగాల్‌లోని దక్షిణ దినాజ్‌పూర్ జిల్లా కుష్మారి ముందేహార్ గ్రామానికి చెందిన ముజిబుర్ రెహమాన్ (26) ఇంటిపై 'జమాత్-ఉల్-ముజాహిదీన్' ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో దర్యాప్తు అధికారులు సోదాలు నిర్వహించారు. ముజిబుర్ ఇంటికి దూరంగా ఉండి చదువుకుంటుండగా, జనవరిలో పోలీసులు తమ ఇంటికి వచ్చి అతడి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారని అతడి తండ్రి మిజానూర్ రెహమాన్ చెప్పారు. అప్పటి నుంచి ముజిబుర్ పరారీలో ఉన్నాడు. ప్రస్తుతం అతడి ఆచూకీ గానీ,




కార్యకలాపాల గురించి గానీ ఎవరికీ తెలియదు. ఎన్ఐఏ వర్గాల సమాచారం ప్రకారం, ముజిబుర్‌కు ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే, నిందితుడి కుటుంబ సభ్యులు, స్థానికులు మాత్రం, అతడు తన ఉన్నత చదువులతో పాటు ఖురాజ పరీక్షకు కూడా సన్నద్ధమవుతున్నాడని అంటున్నారు. గత జనవరి వరకు అతడు ఇంట్లోనే ఉన్నప్పటికీ, ఆ తర్వాత అతడి ఆచూకీ లేకుండా పోయింది. సుమారు ఏడు లేదా ఎనిమిది నెలల క్రితం పోలీసులు అతడి నివాసంలో సోదాలు నిర్వహించినట్లు స్థానిక వర్గాలు తెలిపాయి. బంగాల్, అసోం, త్రిపురతో సహా ఈశాన్య రాష్ట్రాల్లో ఉగ్రవాద భావజాలాన్ని విస్తరించేందుకు ఐఎంకే పన్నిన కుట్రలో నిందితులు చురుకుగా పాల్గొన్నట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఈ కుట్రలో ఉగ్రవాద సంస్థ ఎజెండాను ప్రచారం చేయడం, సులభంగా ప్రభావితమయ్యే యువతను తీవ్రవాదం వైపు మళ్లించడం, భారతదేశంలో ఆ సంస్థ నెట్‌వర్క్‌ను విస్తరించడం లక్ష్యంగా పెట్టుకుంది. గువాహటిలోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో నిందితులపై 'భారతీయ న్యాయ సంహిత-2023', చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం-1967'లోని వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. భారత్‌లో నిషేధిత సంస్థ జేఎంబీ దుర్మార్గపు ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి, ఆ సంస్థకు చెందిన సీనియర్ సభ్యుడు ఇమామ్ మహమూద్ హబీబుల్లా 'ఐఎంకే ని స్థాపించినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. రహస్య సమావేశాలు, మతపరమైన భావజాల ప్రచారం, తీవ్రవాద సాహిత్యాన్ని పంపిణీ, ఐఎంకే/జెఎంబి నాయకత్వానికి మద్దతుగా భారత్‌కు వ్యతిరేకంగా డిజిటల్ వేదికల ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఈ మార్గాల ద్వారా భారతదేశంలో ఐఎంకే/జెఎంబి ఉనికిని విస్తరించడానికి ఈ 11 మంది నిందితులు కుట్ర పన్నినట్లు ఎన్ఐఏ అధికారులు గుర్తించారు.

# భారత్- చైనా మధ్య సంబంధాలు గతంతో పోలిస్తే మెరుగ్గా ఉన్నాయి

భారత్- చైనా మధ్య సంబంధాలు గతంతో పోలిస్తే నేడు మెరుగ్గా ఉన్నాయని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అభిప్రాయపడ్డారు. సరిహద్దు సమస్యలు పరిష్కారం కావడంతో ఇరు దేశాల సంబంధాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని అన్నారు. సోమవారం న్యూయార్క్‌లో 'ఆసియా సొసైటీ'లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్ ఈ మేరకు స్పందించారు. "గతంతో పోలిస్తే ప్రస్తుతం సంబంధాలు మెరుగ్గా ఉన్నాయా అని నన్ను అడిగితే, 'అవును' అని అంటాను. 2024తో పోలిస్తే అవి మరింత మెరుగ్గా ఉన్నాయి." అన్నారు. 2020లో భారత్-చైనా మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు తలెత్తిన తర్వాత రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాలు నిలిచిపోయాయని జైశంకర్ చెప్పారు. వాణిజ్యం కొనసాగినప్పటికీ, అధికారిక రాకపోకలు, వీసా జారీ, విమాన సర్వీసులు మాత్రం ప్రభావితమయ్యాయని వివరించారు. ఈ క్రమంలోనే సరిహద్దు ఉద్రిక్తతలు పరిష్కారం కాగానే, సంబంధాలు మెరుగుపడటం సహజమని అన్నారు.

"మేము ఒక అత్యంత ప్రాథమిక సూత్రానికి వచ్చాం. సరిహద్దు పరిస్థితే మన సంబంధాల స్థితిని నిర్ణయిస్తుంది. సరిహద్దులో ఉద్రిక్తతలు కొనసాగుతుండగా, సంబంధాలు మాత్రం సాధారణంగా ఉండాలని ఆశించడం సాధ్యం కాదు. సరిహద్దు పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంటున్న కొద్దీ, మన సంబంధాలు కూడా సాధారణ స్థితికి వస్తాయి. సంబంధాలు సాధారణ స్థితికి రావడం వల్ల మన ఇద్దరికీ ప్రయోజనం




చేకూరుతుంది. ఒక నిర్దిష్ట సమస్యపై మాత్రమే పూర్తిగా దృష్టి సారించి, తద్వారా నష్టపోయే పరిస్థితిని నేను కోరుకోను. నాకు అనుకూలమైన పరిష్కారం దొరికితే, దానినే ఎంచుకోవడానికి నేను ప్రాధాన్యం ఇస్తాను"

"మన మధ్య సంబంధాల్లో ప్రతిష్టంభన లేదా క్షీణత అనేది వాస్తవానికి మనలో ఎవరికీ ప్రయోజనం చేకూర్చదు. పైగా దీనివల్ల మూడో పక్షాలే లాభపడతాయి. ఇదే విషయాన్ని భారత్? చాలా కాలంగా చైనాకు చెబుతోంది. అలాగే, 'ఇతరులకు ప్రయోజనం చేకూర్చే సమస్యలో మనం చిక్కుకుపోకూడదు' అనే అత్యంత ప్రాథమిక దౌత్య సూత్రాన్ని కూడా మేము నిలకడగా పాటించాం. ఏ కారణం చేతనో, చైనా పక్షం దీనిని అంగీకరించడానికి కొంత సమయం పట్టింది. అయితే, ఆ సుదీర్ఘ ప్రతిష్టంభన మన ప్రయోజనాలకు ఏమాత్రం ఉపయోగపడలేదని నా అభిప్రాయం. అది వారికి కూడా ఏ విధంగానూ మేలు చేయలేదు. మన సంబంధాల్లో మెరుగుదల అనేది కేవలం చైనాతోనే కాకుండా, ప్రపంచ దేశాలతో మనకున్న సంబంధాల్లోనూ మన స్థానాన్ని బలోపేతం చేస్తుందని నేను భావిస్తున్నాను." అని జైశంకర్? అన్నారు. ఇటీవల కాలంలో ఇరు దేశాల సంబంధాల్లో సానుకూల మార్పులు కనిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే బ్రిక్స్ (దీ=×జూ) సదస్సు కోసం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించడం వంటి పరిణామాలు జరిగాయి.

**'భాగస్వామ్య దేశాలు అర్థం చేసుకోకుంటే ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం'**

మరోవైపు సీమాంతర ఉగ్రవాదమే భారత్‌కు ఉన్న ప్రధాన ఆందోళన అని విదేశాంగమంత్రి ౠ.జైశంకర్ అన్నారు. దశాబ్దాలుగా పొరుగు దేశం ఉద్దేశపూర్వకంగా ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తోందని పాకిస్థాన్‌ను ఉద్దేశించి తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రపంచంలో మరే దేశం కూడా భారత్‌లా ఉగ్రవాద బాధితురాలిగా లేదన్నారు. కీలకమైన ఈ ఆందోళనలను భాగస్వామ్య దేశాలు అర్థం చేసుకోకపోతే ద్వైపాక్షిక సంబంధాలపై కచ్చితంగా ప్రతికూల ప్రభావం పడుతుందని జైశంకర్ హెచ్చరించారు. మరోవైపు భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారైతే ఇరు దేశాల సంబంధాలు మరింత మెరుగుపడతాయని జైశంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రంప్ హయాంలో అమెరికా-పాకిస్థాన్ మధ్య బంధం బలపడుతున్న నేపథ్యంలో జైశంకర్

## 'తరంగ్ శక్తి' విన్యాసాల్లో అమెరికా ఏఫ్-35 యుద్ధ విమానాలు ఎంట్రీ

భారత్‌లో జరుగుతున్న 'తరంగ్ శక్తి 2026' విన్యాసాల్లో అమెరికా వైమానిక దళానికి చెందిన ఎఫ్-35ఏ లైట్నింగ్ ఐఐ స్టెల్త్ ఫైటర్ జెట్‌లు చరిత్రాత్మకంగా పాల్గొనడంపై ఇండియాలోని యూఎస్ ఎంబసీ హర్షం వ్యక్తం చేసింది. ఈ అధునాతన విమానం భారత గగనతలంలోలోకి అడుగుపెట్టిందని పేర్కొంది. ఎఫ్-35ఏ విమానాలు తరంగ్ శక్తి విన్యాసాల్లో భాగంగా భారత్‌లో తమ తొలి అడుగు వేస్తున్నాయని వెల్లడించింది. అదే సమయంలో ఈ విమానం అసాధారణ సామర్థ్యాలను, అలాగే భారత వైమానిక దళం (ఐఏఎఫ్), దాని మిత్ర దేశాల ఎయిర్‌ఫోర్స్‌లతో కలిసి ఇది సృష్టించే విలువైన ద్వైపాక్షిక శిక్షణా అవకాశాలను కూడా చెప్పింది. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో భారత్‌లోని యూఎస్ ఎంబసీ పోస్ట్ పెట్టింది. "అమెరికా వైమానిక దళానికి చెందిన ఎఫ్-35ఏ లైట్నింగ్ ఐఐ స్టెల్త్ ఫైటర్ జెట్‌లు తరంగ్ శక్తి- 2026లో పాల్గొన్నాయి. తద్వారా ఈ అధునాతన విమానం భారత గగనతలంలో తొలిసారిగా కార్యాచరణలోకి దిగింది. స్టీల్త్, అధునాతన సెన్సార్లు, సమాచార భాగస్వామ్య సామర్థ్యాలను కలపడం ద్వారా ఎఫ్-35 విమానాలు భారత వైమానిక దళం, ఇతర భాగస్వాములతో కలిసి శిక్షణ పొందేందుకు కొత్త అవకాశాలను అందిస్తున్నాయి. తద్వారా రెండు దేశాల మధ్య సైనిక సహకారం, సమన్వయం, రక్షణ సంసిద్ధత మరింత బలపడుతుంది. "

**జోధ్‌పుర్ వేదికగా 'తరంగ్ శక్తి' విన్యాసాలు**

తరంగ్ శక్తి రెండో విడత విన్యాసాలు రాజస్థాన్‌లోని జోధ్‌పుర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో సెప్టెంబరు 26న ప్రారంభమయ్యాయి. అవి అక్టోబర్ 12 వరకు జరుగుతాయి. 'పవర్ ఇన్ పార్ట్‌నర్‌షిప్' (భాగస్వామ్యంలో శక్తి) అనే థీమ్‌తో ఈ ఏడాది ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. అగ్రరాజ్యం అమెరికాతో పాటు ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, శ్రీలంక, యూఏఈలకు చెందిన వాయుసేన బృందాలు విన్యాసాల్లో పాల్గొంటాయని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మంగళవారం ప్రకటించింది. అలాగే ఇంకొన్ని దేశాలు పరిశీలకులుగా హాజరవుతాయని స్పష్టం చేసింది. దేశ రక్షణ సామర్థ్యాలను ప్రదర్శించడంతో పాటు వివిధ దేశాల వాయుసేనల మధ్య సమన్వయాన్ని పెంపొందించడమే ఈ విన్యాసాల ప్రధాన ఉద్దేశమని వెల్లడించింది.

**భారత్ తరపున ఏయే విమానాలంటే?**

యూఎస్ ఎఫ్-35తో పాటు ఫ్రాన్స్ రఫేల్, యూఏఈ ఎఫ్-16, బంగ్లాదేశ్ సీ-130జే విమానాలు రెండు వారాలపాటు విన్యాసాలు చేపట్టనున్నాయి. భారత్ తరపున రఫేల్, మిరాజ్-2000, జాగ్వార్, తేజస్, మిగ్-29, సుఖోయ్-30ఎంకేఐ తదితర విమానాలు ఈ విన్యాసాల్లో పాల్గొంటున్నాయి. ఏరో ఇండియా 2025లో ఎఫ్-35 (ఫీ-35) పాల్గొన్నప్పటికీ తరంగ్ శక్తిలో మాత్రం తొలిసారి ప్రదర్శన ఇదే. 2024లో జరిగిన తరంగ్ శక్తి మొదటి విడత విన్యాసాల్లో ఎఫ్-35 పాల్గొనలేదు. కాగా, తరంగ్ శక్తి విన్యాసాల ప్రధాన ఉద్దేశం వివిధ దేశాల వైమానిక దళాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం, వ్యూహాత్మక నైపుణ్యాలను పెంపొందించడమే. తరంగ్ శక్తి మొదటి విడత విన్యాసాలు 2024లో జరిగాయి. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ విన్యాసాలు జరుగుతాయి. తరంగ్ శక్తి-2026 విన్యాసాలు ఐఏఎఫ్ తన కార్యాచరణ నైపుణ్యాన్ని, సంస్థాగత నైతిక విలువలను ప్రదర్శించడానికి ఒక ప్రధాన వేదికగా ఉపయోగపడతాయి. అదే సమయంలో నిర్మాణాత్మక రక్షణ దౌత్యం, ప్రాంతీయ భద్రత, శాశ్వత సైనిక భాగస్వామ్యాల పట్ల భారత్ దృఢమైన నిబద్ధతను ఇవి పునరుద్ఘాటిస్తాయి.

**అమెరికా వైమానిక శక్తి జోధ్‌పుర్‌కు చేరుకుంది!: సెర్గియో గోర్**

తరంగ్ శక్తి విన్యాసాలు ప్రారంభమైన రోజే భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బహుళపక్ష వైమానిక విన్యాసాలలో అమెరికా అగ్రశ్రేణి ఐదో తరం యుద్ధ విమానాలు తొలిసారిగా ప్రదర్శించడాన్ని చూడటానికి తాను ఆసక్తిగా ఉన్నానని అన్నారు. "అమెరికా వైమానిక శక్తి జోధ్‌పుర్‌కు చేరుకుంది! 'తరంగ్ శక్తి' విన్యాసాలలో తొలిసారిగా పాల్గొనేందుకు ఆరు ఎఫ్-35 లైట్నింగ్ ఐఐ యుద్ధ విమానాలు, 200 మందికి పైగా వైమానిక దళ సిబ్బంది ప్రస్తుతం భారతదేశంలో ఉన్నారు. భారత వైమానిక దళం, భాగస్వామ్య దేశాల విమానాలతో కలిసి అమెరికాకు చెందిన అత్యున్నత శ్రేణి ఐదో తరం యుద్ధ విమానాలు 'తరంగ్ శక్తి'లో అరంగేట్రం చేయడం పట్ల ఎంతో ఉత్సాహంగా ఉన్నాను." అని సెర్గియో గోర్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

## మహిళలను ఇళ్లలో బంధించడం సమస్యకు పరిష్కారం కాదు

దేశ రాజధాని దిల్లీలో మహిళల భద్రతను కోరుతూ విద్యార్థులు చేస్తున్న నిరసనలకు కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మద్దతు తెలిపారు. యువతులు, ముఖ్యంగా జెన్‌జీకి చెందినవారు ఈ నిరసనల్లో భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలపై జరిగిన నేరాల కారణంగా వారిపైనే ఆంక్షలు విధించకూడదని పేర్కొన్నారు. సురక్షితమైన బహిరంగ ప్రదేశాలు ఉండాలని, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళలను ఇంట్లోనే బంధించడం ఈ నేరాలకు పరిష్కారం కాదన్నారు. ఈ మేరకు రాహుల్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు.

**'ప్రభుత్వం ఒత్తిడి ఉన్నప్పుడే స్పందిస్తుంది'**

బాధితురాలిని నిందించి, నేరస్థుడిని కాపాడే వ్యవస్థను సమూలంగా మార్చాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. మహిళలపై వేధింపులు, అత్యాచారాలకు వ్యతిరేకంగా నిరసన తెలపాలని ఆయన యువతను కోరారు. ఎందుకంటే ప్రభుత్వం కేవలం ఒత్తిడి ఉన్నప్పుడే స్పందిస్తుందని పేర్కొన్నారు. శాంతియుత నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు అని, ఆ నిరసనలకు తాను సంపూర్ణ మద్దతు ఇస్తానని ప్రకటించారు. ఎల్ఎస్ఆర్ (లేడీ శ్రీరామ్) కాలేజీ దగ్గర్లోని పార్కుకు వాకింగ్ కోసం కోసం వెళ్లిన ఒక యువతి అత్యాచారానికి గురైందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ వార్తాపత్రికలు, సోషల్ మీడియా చూస్తే బిహార్‌లో ఒక బాలికపై, యూపీలో మరొకరిపై, పంజాబ్‌లో ఇంకొకరిపై అత్యాచారం జరిగిందన్న వార్తలు కనిపిస్తున్నాయని అన్నారు. "మహిళలపై జరిగిన నేరాలకు వారిని శిక్షించడం ఆపండి. దేశవ్యాప్తంగా మహిళలు వీధుల్లో నడవడానికి భయపడుతున్నారు. వేధింపులు, అత్యాచారానికి గురవుతామని భయపడుతున్నారు. దీనికి ప్రభుత్వ సమాధానం- ఇంట్లోనే ఉండండి. ఇది పురుషాధిక్య ధోరణ తీరు: బాధితురాలిని నిందించి, నేరస్థుడిని కాపాడే వ్యవస్థ. దీనిని బద్దలు కొట్టాల్సిన సమయం ఆసన్నమైంది. మహిళలపై నేరాలకు ప్రతిస్పందనగా బహిరంగ ప్రదేశాలను సురక్షితంగా మార్చాలి. నేరాలకు పాల్పడిన వారిపై త్వరితగతిన చర్యలు తీసుకోవడంపై దృష్టి పెట్టాలి. మహిళలపై నేరాలను అరికట్టేందుకు వారిని ఇళ్లలోనే బంధించడం పరిష్కారం కాదు. దేశంలోని వీధులను సురక్షితంగా మార్చాలి. మహిళలను వేధించే పురుషుల మనస్తత్వాన్ని మార్చాలి. మహిళలపై దాడి చేసే వారిని త్వరితగతిన, ఎటువంటి మినహాయింపు లేకుండా శిక్షించడమే పరిష్కారం."

**స్టూడెంట్స్ నిరసనలు**

ఈ నెల ప్రారంభంలో దక్షిణ దిల్లీలోని ఆస్థా కుంజ్ పార్కులో 17 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం జరిగిన నేపథ్యంలో మహిళల భద్రత కోసం దిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థులు నిరసనలకు దిగారు. మొదటి నిరసన ప్రదర్శన సెప్టెంబర్ 23న జరిగింది. ఆ రోజు దిల్లీ విశ్వవిద్యాలయం, దాని అనుబంధ సంస్థలైన లేడీ శ్రీరామ్ కాలేజ్ ఫర్ ఉమెన్, మిరాండా హౌస్, గార్గీ కాలేజ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీకి చెందిన సుమారు 200 మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చారు. క్యాంపస్‌ల పరిసరాల్లో వేధింపులు, నిఘా లేమి, పోలీసు పహారా, ఇంకా విద్యాసంస్థలకు రాకపోకలు సాగించే మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిరసనలకు రాహుల్ మద్దతు ప్రకటించారు.

**బీజేపీ సీఎంపై ఆప్ ఫైర్**

అలాగే దేశ రాజధాని దిల్లీలో మహిళలు, విద్యార్థుల భద్రతపై ఆప్ సైతం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మహిళల భద్రత విషయంలో దిల్లీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నించింది. "బీజేపీ మహిళా ముఖ్యమంత్రి వల్ల దిల్లీ ఏం సాధించింది? కల్కాజీ ఆలయం నుంచి తిరిగి వస్తుండగా 17 ఏళ్ల బాలికపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఎల్ఎస్ఆర్ వంటి ప్రతిష్టాత్మక కళాశాల కూడా ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాల్సి వస్తోంది. దిల్లీలో ప్రతిరోజూ బాలికలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు జరుగుతున్నాయి. " అని దిల్లీ ఆప్ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్ పేర్కొన్నారు. మరోవైపు, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నేతృత్వంలోని జనగణన కమిటీ (డెమోగ్రఫీ ప్యానెల్) గత 15 ఏళ్ల జనన, వాహన రిజిస్ట్రేషన్లు, పాఠశాల నమోదులు, ఆస్తి లావాదేవీలకు సంబంధించిన మతాల వారీగా డేటాను రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కోరినట్లు వచ్చిన వార్తలపై కాంగ్రెస్ స్పందించింది.

# 51 ఎంక్వైరీ పూర్తయిన శ్రీరంగపట్నంపిఏసి ఎస్ రైతులకు న్యాయం జరిగేదెప్పుడో

**కోరుకొండ సెప్టెంబర్ 29 (మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం శ్రీరంగపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో జరిగిన అవకతవకలపై ప్రభుత్వ అధికారులు వేసిన 51ఎంక్వైరీ పూర్తయి రెండు సంవత్సరాలు కావస్తున్న దానిలో రుణాలుతీసుకున్న రైతులుడబ్బులు జమ చేసిన రసీదులు ఇవ్వక, రైతుల సొమ్ము జమ కాక రైతులకు వారి డాక్యుమెంట్స్ ఇవ్వకుండా పెండింగ్లో ఉండడంతో రైతులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. మహాజనసభలో ప్రతిసారి ఈ సమస్యలు లేవనెత్తిన ఎవరికి ఫలితం లేకుండా ఉంటుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం చైర్పర్సన్ అడపా వీరబాబు, డైరెక్టర్లు నిర్వహించినమహాజనసభలోపలు అంశాలు రైతులు లేవనెత్తారు. త్రిసభ్య కమిటీ చైర్మన్ అడపా వీరబాబు అధ్యక్షతన జరిగిన సభలో సంఘానికి సంబంధించిన ఆర్థిక, పరిపాలనా వివరాలను సభ్యులకు వెల్లడించారు.సభ్యుల షేర్ ధనం రూ.64,90,771 ఉండగా, డీసీసీబీలో సంఘానికి సంబంధించిన షేర్లు రూ.1,23,31,000 ఉన్నట్లు తెలిపారు. సంఘంలో



మొత్తం 524 మంది అప్పుదారులు ఉన్నట్లు పేర్కొన్నారు.జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) ద్వారా సంఘం తీసుకున్న అప్పులు మొత్తం రూ.8,00,95,126గా ఉన్నట్లు నివేదికలో వెల్లడించారు. ఇందులో స్వల్పకాలిక అప్పులు రూ.1,67,32,434, ఎస్టీ అదర్స్ కింద రూ.3,15,32,921, దీర్ఘకాలిక అప్పులు (ఎల్టీ) రూ.76,90,560 తదితరాలు ఉన్నట్లు తెలిపారు. రైతులకు ఇచ్చిన అప్పులు మొత్తం 9,13,84,583రూకాగాదానిలో మాజీ సీఈవో ఎం. శ్రీనివాసరావుకు సంబంధించిన మిస్ అప్రోప్రియేషన్ అమౌంట్ రూ.2,45,68,465ను మినహాయించగా, నికర మొత్తం రూ.6,68,16,118గా ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. దీంతో ఇన్బ్యాలెన్స్ రూ.1,32,79,008గా తెలిపారు.అలాగే 01-04-2026 నుంచి 29-09-2026 వరకు సంఘం నిర్వహించిన ఎరువులవ్యాపారానికిఎరువుల కొనుగోలు విలువ రూ.43,08,675 కాగా, అమ్మకం విలువ రూ.42,90,190గా ఉన్నట్లు తెలిపారు. ఎరువుల వ్యాపారం ద్వారా సంఘానికి రూ.1,67,793 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు.సంఘానికి సంబంధించిన వసూళ్ల వివరాలను కూడా మహాజన సభలో సభ్యులకు వెల్లడించారు. సంఘ ఆర్థిక పరిస్థితి, అప్పులు, సభ్యులకు ఇచ్చిన రుణాలు, ఎరువుల వ్యాపారం తదితర అంశాలపైసభలోచర్చించారు.ఈ కార్యక్రమంలో సీఈవో కె.ఎన్.వి. గణపతిస్వామి, డైరెక్టర్ దొడ్డి అప్పలరాజు, కొయిడాల వెంకటరమణ, తనకాల వెంకటరమణ, బుద్దా బాపూజీ, మళ్ళ అప్పలనరసరావు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యపై ప్రామాణిక సమాచారాన్ని అందచేస్తున్న అసర్ సర్వే నివేదికలు!



డైట్ ప్రిన్సిపాల్ కమలకుమారి.

**నల్లజర్ల, సెప్టెంబర్ 29 (మీ వార్త ప్రతినిధి)** పాఠశాలల్లో మౌలిక సదుపాయాల స్థితిగతులను, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను అధ్యయనం చేయడం ద్వారా అసర్ సర్వే నివేదికలు ఎంతో ప్రామాణికమైన సమాచారాన్ని ఏటా అందచేస్తున్నాయని పశ్చిమగోదావరి జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్) ప్రిన్సిపాల్ ఎం. కమల కుమారి అన్నారు. "అసర్ -2026" సర్వేలో పాల్గొంటున్న వలంటీర్ల శిక్షణా కార్యక్రమం మంగళవారం దూబచర్ల డైట్ లో జరిగింది. ప్రారంభ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఎం.కమలకుమారి మాట్లాడుతూ ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అసర్ సర్వేలో విద్యాశాఖ ఆదేశాల మేరకు డైట్ విద్యార్థులు చిరకాలంగా వలంటీర్లుగా పాల్గొంటున్నారని తెలిపారు. అత్యంత ప్రామాణికంగా జరిగే ఈ సర్వేను మార్గదర్శకాలకు, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాలని ప్రిన్సిపాల్ విద్యార్థులకు సూచించారు. అసర్ జిల్లా సమన్వయకర్త డి.సోమసుందర్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా జాతీయ స్థాయిలో విద్యావిధానాల రూపకల్పనలో అసర్ సర్వే నివేదికలు ఎంతగానో తోడ్పడుతున్నాయని తెలిపారు. నీతి ఆయోగ్, యూనిసెఫ్, యునెస్కో , ఎన్.సి.ఈ.ఆర్.టి వంటి జాతీయ అంతర్జాతీయ సంస్థలు అసర్ సర్వే నివేదికల లోని సమాచారాన్ని విధాన రూపకల్పనల సందర్భంలో వినియోగించు కుంటున్నాయని వివరించారు.దేశంలోని దాదాపు 600 జిల్లాల్లో 18000 గ్రామాల్లో విద్యా స్థితిగతులను ఈ సర్వే ద్వారా అధ్యయనం చేయడం జరుగుతోందని, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ముప్పై గ్రామాల్లో అక్టోబర్ 1, 2 తేదీలలో ఈ సర్వే నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో డైట్ సీనియర్ అధ్యాపకులు శ్రీమతి కే. సరోజిని, పి.దుర్గాప్రసాద్, అధ్యాపకులు సి.హెచ్. లక్ష్మీనారాయణ, బి.జాన్సన్, అసర్ సహాయకులు ఎం హరీష్ , మాస్టర్ ట్రైనర్లు టి.వెంకటేశ్వరరావు, జి.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులకు తీపికబురు



-మొదటిపేజీ తరువాయి

తొలి దశలో విజయవాడ నగరంలో అమలు చేయనున్నారు. రేపటి నుంచి నగరంలోని అన్ని రైతుబజార్లలో ఈ విక్రయాలు ప్రారంభం కానున్నాయి. విజయవాడలోని ఏపీఐఐసీ రైతుబజార్లో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**కొనుగోలుకు నిబంధనలు ఇవే**

సబ్సిడీ ఉల్లిపాయలు కొనుగోలు చేసేందుకు వినియోగదారులకు ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఉల్లి కోసం వచ్చే వారు తమ వెంట తప్పనిసరిగా ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు తీసుకురావాల్సి ఉంటుంది. ఈ కార్డుల ఆధారంగా ప్రతి కుటుంబానికి నెలకు గరిష్టంగా రెండు కిలోల ఉల్లిపాయలను మాత్రమే రూ. 35 చొప్పున విక్రయిస్తారు. బ్లాక్ మార్కెటింగ్ను అరికట్టి, నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఈ ప్రయోజనం చేకూర్చేందుకే అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. బహిరంగ మార్కెట్లో అధిక ధర పలుకుతున్న బీపీటీ సూపర్ ఫైన్ రకం బియ్యాన్ని, ప్రత్యేక కౌంటర్లలో రూ.52-50 లకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా పంపిణీ చేస్తున్నారు.

**త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు**

ప్రస్తుతం విజయవాడకే పరిమితమైన ఈ సబ్సిడీ ఉల్లి పంపిణీని త్వరలో మిగతా ప్రాంతాలకు విస్తరించనున్నారు. ప్రజల నుంచి వచ్చే డిమాండ్ను బట్టి, దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రైతు బజార్లలోనూ సబ్సిడీ ఉల్లిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. కూరగాయల మార్కెట్లో ఉల్లి ధరల భారాన్ని సామాన్యుడిపై పడకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధరల స్థిరీకరణ నిధిని ఉపయోగించి పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కల్పిస్తున్న ఈ సబ్సిడీ ఉల్లి సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రులు విజ్ఞప్తి చేశారు.

## సాంకేతికత, నైపుణ్యాలతోనే దేశాభివృద్ధి సాధ్యం

-మొదటిపేజీ తరువాయి



బిల్డింగ్) దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలిచినందుకు గాను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీఎస్డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలపర్తి వెంకటేశ్వరరావులకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. ఇదే విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచిన కర్ణాటక, తృతీయ స్థానంలో నిలిచిన ఒడిశా రాష్ట్రాల ప్రతినిధులకు కూడా ఆయన అవార్డులు అందజేశారు.

**భవిష్యత్తు మనదే.. మార్పు అనివార్యం**

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "భారత్ ఇప్పుడు ఒక నిర్ణయాత్మకమైన దశలో ఉంది. మనకు జ్ఞానం, సాంకేతికత, అపారమైన అవకాశాలు ఉన్నాయి. మన యువతలో అసాధారణమైన ఆకాంక్షలు ఉన్నాయి. ఈ ఆకాంక్షలను నెరవేర్చేందుకు మన పరిపాలనా వ్యవస్థలు సిద్ధంగా ఉన్నాయా? అన్నదే అసలైన ప్రశ్న. రాబోయే 20 ఏళ్లు దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకం" అని విశ్లేషించారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో మార్పులు చూశానని, ఒకప్పుడు కరెంట్, రోడ్లు, కనీసం ట్యాప్ వాటర్ కూడా లేని గ్రామం నుంచి తాను వచ్చానని గుర్తుచేసుకున్నారు. పదుల గ్రామాలకు కలిపి ఒకే ఒక్క టెలిఫోన్ ఉండేదని, అది కూడా పనిచేసేది కాదని నాటి పరిస్థితులను వివరించారు.

**సాంకేతికతతో సుపరిపాలన**

అలాంటి రోజుల నుంచి నేడు డిజిటల్ ఇండియా వరకు దేశం ఎంతో మారిందన్నారు. "గతంలో ఒక ఫైల్ ముందుకు కదలాలంటే ఎల్డీసీ నుంచి అదనపు కార్యదర్శి వరకు

## మానేపల్లి హైస్కూల్ ఎస్ యం సి నూతన చైర్మన్ గా కరిబండి లక్ష్మికుమారి



**పి గన్నవరం సెప్టెంబర్ 29 ( మీ వార్త విలేఖరి రవి).** మానేపల్లి విద్యా కమిటీ చైర్మన్ పెదపట్నం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కరిబండి లక్ష్మి కుమారి, వైస్ చైర్మన్ గా నాగళ్ళ సత్యవతి నూతనంగా నియమించబడ్డారు. ఈ కార్యక్రమానికి మామిడికుదురు మండలం అధ్యక్షులు జాలెం శ్రీనివాసరాజా, యూత్ విభాగం అధ్యక్షులు బల్ల సతీష్,నందు బాబు, పెచ్చెట్టి పెద్ద, కాజులూరి కిషోర్, ఓటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ ఇన్చార్జి ఆనంద్ సాగర్



**కొత్తపేట, సెప్టెంబర్ 29 ( మీ వార్త విలేఖరి ):**పి.గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జిగా ఇటీవల నియమితులైన మోకా ఆనంద్ సాగర్ మంగళవారం కొత్తపేటలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పి.గన్నవరం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణ, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం తదితర అంశాలపై రెడ్డి సుబ్రహ్మణ్యం ఆనంద్ సాగర్ ల మధ్య చర్చ జరిగింది.పార్టీ ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించిన మోకా ఆనంద్ సాగర్కు రెడ్డి సుబ్రహ్మణ్యం, రెడ్డి అనంత కుమారి దంపతులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆనంద్ సాగర్ ను శాలువాతో సత్కరించారు.నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మోకా ఆనంద్ సాగర్ రెడ్డి సుబ్రహ్మణ్యం ని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నేతల మధ్య ఆత్మీయ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కె.జగన్నాధపురం ఎస్ఎంసీ ఎన్నికలు

**అమలాపురం,మీ వార్త ప్రతినిధి,సెప్టెంబర్ 29** అయినవిల్లి మండలంలోని కె.జగన్నాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి.సూర్యకుమారి ఆధ్వర్యంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఎన్నికల ప్రక్రియలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి 15 మంది సభ్యులను చేతులెత్తే పద్ధతిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన సభ్యులు తమలో నుంచి ఎస్ఎంసీ చైర్మన్గా జిలగం సుధారాణి ని, వైస్చైర్మన్గా మురళీకృష్ణ ను ఎన్నుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు జి.సూర్యకుమారి నూతన ఎస్ఎంసీ కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించడం, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమన్వయంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కొత్తగా ఎన్నికైన చైర్మన్, వైస్చైర్మన్తో పాటు కమిటీ సభ్యులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో ఎస్ఎంసీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## మానేపల్లి గర్ల్స్ హైస్కూల్ ఎస్ యం సి నూతన చైర్మన్ గా కరిబండి లక్ష్మికుమారి



**పి గన్నవరం సెప్టెంబర్ 29 ( మీ వార్త విలేఖరి రవి).**మానేపల్లి విద్యా కమిటీ చైర్మన్ పెదపట్నం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కరిబండి లక్ష్మి కుమారి, వైస్ చైర్మన్ గా నాగళ్ళ సత్యవతి నూతనంగా నియమించబడ్డారు. ఈ కార్యక్రమానికి మామిడికుదురు మండలం అధ్యక్షులు జాలెం శ్రీనివాసరాజా, యూత్ విభాగం అధ్యక్షులు బల్ల సతీష్,నందు బాబు, పెచ్చెట్టి పెద్ద, కాజులూరి కిషోర్, ఓటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఏకగ్రీవంగా విద్యాకమిటి ఎన్నిక



**అంబాజీపేట, సెప్టెంబర్ 29 ( మీ వార్త విలేఖరి ):**మండల పరిధిలోని ఇరుసుమండ గ్రామ పంచాయతీ పరిధిలోని జగ్గన్నతోట మండల ప్రజా పరిషత్ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గా శ్రీమతి నేదునూరి తులసి మహాలక్ష్మి,వైస్ చైర్మన్ గా శ్రీమతి కొడమంచిలి సుప్రియ ఎస్ఎంసి సభ్యులు అంగీకారంతో ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా వీరిని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు పితాని స్వామి, సహోపాధ్యాయులు నందెపుశ్రీనివాస్ గ్రామ పెద్దలు కోట హనుమంతరావు, విద్యార్థులు తల్లిదండ్రులుపాల్గొన్నారు

## నూతన డీహెచ్ గా డాక్టర్ వెంకటరమణ



**అమరావతి సెప్టెంబర్ 29 (మీ వార్త ప్రతినిధి)** రాష్ట్ర ప్రజారోగ్య శాఖ (డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్) ఇంఛార్జి సంచాలకులుగా డాక్టర్ వెంకట రమణ నియమించాలని ప్రభుత్వ నిర్ణయించింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ మంగళవారం తెలిపిన ఆమోదం మేరకు వెంకటరమణ డీహెచ్ గా అధికార బాధ్యతలు స్వీకరించనున్నారు. గత 33 నెలల నుంచి డీహెచ్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గా సేవలు అందించిన డాక్టర్ కె. పద్మావతి బుధవారం పదవీ విరమణ చేయనున్నారు. అడిషనల్ డైరెక్టర్ (ఎన్ఎల్ ఈపీ) హోదాలో పద్మావతి డీహెచ్ ఇంచార్జిగా వ్యవహరించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో ఆమె 37 ఏళ్ల పాటు వివిధ స్థాయిల్లో పని చేశారు.

**ఏడుగురి పేర్ల పరిశీలన**

ఈ పోస్టు భర్తీ కోసం ఏడుగురు అధికారుల పేర్లను మంత్రిత్వ శాఖ సూచించింది. వీరిలో ఇద్దరిపై నమోదైన ఆరోపణలపై విచారణ సాగుతోంది. మరో ఇద్దరికి కీలకమైన డీఎంఅండ్ హెచ్ఓగా పనిచేసిన అనుభవంలేదు. ఒకరు కేవలం మూడు నెలలు మాత్రమే డీఎం అండ్ హెచ్ ఓ గా (అదనపు బాధ్యతలు) పనిచేశారు. మరోకరు జూన్ మాసంలో పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో డీపీ హెచ్ గా వెంకటరమణ నియామకం జరిగింది. ఈయన ప్రస్తుతం డీపీహెచ్ కార్యాలయంలో అదనపు డైరెక్టర్ (డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం)గా పనిచేస్తున్నారు.

# పల్లె పండుగ 3.0 తో ఎన్నో ఏళ్ల కల సాకారం - కోటీ 50 లక్షలతో సిసి రోడ్డు

50 లక్షల రూపాయల నిధులు తో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 29 ( మీ వార్త ప్రతినిధి )** నాగులగూడెం గ్రామం ఏర్పడిన నాటి నుండి ఆ గ్రామానికి వెళ్లడానికి ప్రధాన రహదారి అంటూ ఒక పక్కా రోడ్డు లేదు. సిసి రోడ్డు గానీ, బీటీ రోడ్డు గానీ ఇప్పటివరకు పడలేదు. కేవలం మట్టి రోడ్డుపైనే దశాబ్దాలుగా ప్రయాణం.ఎన్నో ఏళ్ల కన్నీటి గాథకు, గ్రామ చరిత్రలో తొలిసారిగా తెరదించారు చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ పల్లె పండుగ 3.0 లో భాగంగా నాగులగూడెం గ్రామ ప్రధాన రహదారికి మొత్తం కోటీ 50 లక్షల రూపాయలతోలి సిసి రోడ్డు మంజూరు అయింది. మొదటి విడతగా 50 లక్షల రూపాయల నిధులు శాంక్షన్ కావడంతోలి నేడు ఎమ్మెల్యే సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ మాట్లాడుతూ "నాగులగూడెం గ్రామం ఏర్పడినప్పటి నుండి ప్రధాన రహదారికి సిసి రోడ్డు లేదని తెలుసుకొని చాలా బాధేసింది. ఎన్నో ఏళ్లుగా ఆ గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు నా దృష్టికి రాగానే వెంటనే పల్లె పండుగ 3.0 లో కోటీ 50 లక్షలు మంజూరు చేయించా. మొదటి విడత 50 లక్షలతో పనులు ప్రారంభించామని , మిగిలిన నిధులతో పూర్తి రహదారిని త్వరలోనే నాణ్యతతో పూర్తి చేస్తామని తెలిపారు. వైసీపీ నుంచి టిడిపిలో చేరిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇస్తామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకుల భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మల్లవోలు ఉన్నత పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలలో విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు: కూటమి నాయకులు

**గూడూరు సెప్టెంబర్ 29(మీ వార్త ప్రతినిధి)** స్థానిక మల్లవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్వహించిన విద్యా కమిటీ (రావీజ) ఎన్నికలు అత్యంత ఉత్సాహభరితమైన, ప్రశాంతమైన వాతావరణంలో ముగిశాయి. ఈ ఎన్నికలలో కూటమి మద్దతుతో విజయం సాధించడానికి మరియు ఎన్నికల ప్రక్రియ సుఫీలంగా పూర్తి కావడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నామకరణ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ --- పాఠశాల అభ్యున్నతి, విద్యార్థుల సమగ్ర వికాసమే ధ్యేయంగా రాబోయే రోజుల్లో నూతన కమిటీ బాధ్యతాయుతంగా పనిచేస్తుందని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన విద్యనందించడంలో కూటమి నాయకత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.ఎన్నికల నిర్వహణను నిష్పక్షికంగా, విజయవంతంగా నిర్వహించిన హెచ్.ఎం (ప్రధానోపాధ్యాయులు), ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల సిబ్బందికి.శాంతిభద్రతలను పర్యవేక్షించి సహకరించిన పోలీసు యంత్రాంగానికి.కూటమి అభ్యర్థులపై నమ్మకంతో మద్దతు తెలిపిన విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామ పెద్దలకు.అహర్నిశలు శ్రమించి విజయానికి కృషి చేసిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు.ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన



ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు.ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.కూటమి నాయకులు ఁ కార్యకర్తలు,
మల్లవోలు గ్రామం, గూడూరు మండలం.

# వై.జె.ఆర్.డి.ఎం.ఎస్.సి.ఈ.లో ఘనంగా స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

**మచిలీపట్నం:సెప్టెంబర్ 28(తెలుగు రాష్ట్రం ప్రతినిధి)** వై.జె.ఆర్.డి.ఎం.ఎస్.సి.ఈ.లో విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ ఐ హెచ్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన మొత్తం 60 మంది విద్యార్థులు 10 బృందాలుగా ఏర్పడి వివిధ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను రూపొందించారు. విద్యార్థులు తమ ఆలోచనలు, ప్రాజెక్టులు, నమూనాలను న్యాయనిర్ణేతల ముందు ప్రదర్శించి, వాటి ఉపయోగకరత, సాంకేతికత, సృజనాత్మకత తదితర అంశాలపై వివరించారు.
ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బి ఈ ఎల్), మచిలీపట్నం డిప్యూటీ మేనేజర్ శ్రీ తాడిపర్తి వినోద్ కుమార్ గారు, బి ఎస్ ఎన్ ఎల్ మచిలీపట్నం జూనియర్ ఇంజనీర్ శ్రీమతి వా. యోగేత ఏపీ ఈ ఎక్స్ న్యూట్రల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్




సీఈవో శ్రీ ప్రసాద్ కునపరెడ్డి వ్యవహరించారు. విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి, వారి ప్రతిభను అభినందిస్తూ విలువైన సూచనలు, మార్గదర్శకాలను అందించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. టీ. రవి కుమార్ , వైస్ ప్రిన్సిపాల్ డా. బి. నాగజ్యోతి మరియు వివిధ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ల పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం న్యాయనిర్ణేతలను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థుల సహకారంతో వై.జె.ఆర్.డి.ఎం.ఎస్.సి.ఈ.లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.

# విఓఏలు, ఎస్‌హెచ్‌జీ మహిళల సమస్యలు పరిష్కరించాలి

**కుక్కునూరు, సెప్టెంబర్ 29 (మి వార్తా ప్రతినిధి)** కుక్కునూరు విఓఏలు, ఎస్‌హెచ్‌జీ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో యానిమేటర్లు తమ సమస్యలపై కుక్కునూరు తహసీల్దార్ చలపతిరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యర్నం సాయికిరణ్ మాట్లాడుతూ మండల కార్యాలయాల్లో వాష్‌రూమ్‌లు ఉన్నప్పటికీ విఓఏలు, ఎస్‌హెచ్‌జీ మహిళలు వినియోగించుకోలేని పరిస్థితి ఉందని తెలిపారు. గతంలో యానిమేటర్లు తమ సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించినా సమస్య పరిష్కారం కాలేదని, వెంటనే వాష్‌రూమ్‌లను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. మండల సమాఖ్య కార్యాలయంలో మధ్యాహ్నం ఒంటిగంట నుంచి మూడు గంటల వరకు మండల అధికారి అందుబాటులో లేకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే విఓఏలు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మధ్యాహ్న భోజనానికి ఒక గంట సమయం తీసుకున్న తర్వాత అదనంగా మరో గంట అధికారి అందుబాటులో లేకపోవడంతో మహిళలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందన్నారు. కార్యాలయ సమయాల్లో అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కుక్కునూరు విఓ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర ఎస్‌హెచ్‌జీ గ్రూపును భారతి విఓలోకి మార్చిన వ్యవహారంపై సిఐటియు ప్రశ్నలు లేవనెత్తింది. గ్రూపులోని సభ్యురాలు భారతి గ్రూపులో విఓఏగా పనిచేస్తున్న కారణంగా మార్పు అవసరమైతే, సంబంధిత గ్రూపుల పరస్పర రిక్వెస్టింగ్, తీర్మానాల ప్రకారం ప్రక్రియ జరగాల్సి ఉండగా, విఓ, ఎస్‌హెచ్‌జీ తీర్మానాలు లేకుండా, ఫోర్జరీ సంతకాలతో గ్రూపు మార్పు జరిగిందనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ



అంశంపై పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఫిర్యాదుదారులపై ఒత్తిడి, వేధింపులకు తావులేకుండా సమస్యను నిష్పక్షపాతంగా పరిష్కరించాలని కోరారు. విఓఏలు, ఎస్‌హెచ్‌జీ మహిళలకు కనీస సౌకర్యాలు కల్పించి, కార్యాలయాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని సిఐటియు డిమాండ్ చేసింది. వినతిపత్రం అందజేసిన వారిలో విఓఏ యూనియన్ అధ్యక్షులు దాసరి సౌజన్య, నాయకులు మెడవరపు రమాదేవి, అయినాల నాగలక్ష్మి, చాగంటిపాటి కృపజ్యోతి, బుర్రి తేజ, శ్రీదేవి, మాధవి, కృష్ణవేణి ఉన్నారు.

# పెద తాడేపల్లి గురుకుల పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గా కె. ప్రకాష్

**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 29 (మీ వార్త ప్రతినిధి)** ప్రభుత్వ ఆదేశాల మేరకు పీఎం శ్రీ కడకట్ల పెద్ద తాడేపల్లి గురుకుల పాఠశాలలో సోమవారం ఎస్ఎంసి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) ఎన్నికలు నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ భీమడోలు రాజారావు అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికల్లో ఎస్ఎంసి చైర్మన్ గా కె. ప్రకాష్, వైస్ చైర్మన్ గా కె. మంగాయమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సభ్యులుగా డి. అనూష, పి. సుబ్బారావు, జె. రుక్మిణి, టి. వెంకటేశ్వరరావు, షేక్. బషీరా, డి. జయలక్ష్మి, టి. జాన్ బాబు, కె. మరియమ్మ, పి. ఝాన్సీ, డి. రాణి, డి. గంగాభవాని, జి. చంద్రశేఖర్, ఎ. కరుణ కుమార్, కె. సత్యవతి, ఎం. రాధ, ఎస్. శ్యామ్ కుమార్ ఎన్నికయ్యారు.ఈ



సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం రెండేళ్ల పాటు పాఠశాల కొనసాగనున్నారని, వీరంతా పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధిలో ఎస్ఎంసి పాత్ర కీలకమని అన్నారు.

# అమలాపురం మున్సిపల్ చైర్మన్ రేసులో బీజేపీ సీనియర్ నేత మోకా వెంకట సుబ్బారావు



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి,** సెప్టెంబర్, 29 అమలాపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిత్వానికై బిజెపి రాష్ట్ర ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు, బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు దరఖాస్తు అందజేశారు.గత కొంతకాలంగా పార్టీ అభివృద్ధి కోసం, స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయనకు ఈ సారి చైర్మన్ అభ్యర్థిగా అవకాశం దక్కుతుందనే ధీమాతో అనుచరులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి అమలాపురం పట్టణాభివృద్ధే లక్ష్యంగా తనకు ఉన్న పరిచయాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం తో ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# పెడన మండలం చోడవరం వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ



**పెడన సెప్టెంబర్ 29(మీ వార్త ప్రతినిధి)** ఈరోజు చోడవరం గ్రామానికి వ్యవసాయ శాఖ కమిషనరేట్ ఆఫీస్ నుండి వ్యవసాయ ఉపసంచాలకులు , ఎం. సౌభాగ్య లక్ష్మి , కృష్ణాజిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు వారి కార్యాలయం నుండి వ్యవసాయ ఉపసంచాలకులు ఏ. నాగభూషణం విచ్చేసి, చోడవరం గ్రామంలోని పంట పొలాలను, ఎల్ నినో కారణంగా సరైన సమయంలో వరి పంటకు నీరు అందని కారణంగా ఎండిపోయిన మరియు పిలకలు చేయని వరి పొలాలను చూసి రిపోర్టు రాసుకోవడం జరిగినది. మండలంలోని వరి పొలాల పరిస్థితిని వ్యవసాయ సహాయ సంచాలకులు, మచిలీపట్నం వారు ఎన్ .రమాదేవి అధికారులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో చోడవరం గ్రామ రైతులు ఈ పంట కాలంలో వరి పంటకు పెట్టిన పెట్టుబడి గురించి, నీటికి పడిన ఇబ్బందుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని, పెడన సజ్జా. జెన్నీ, చోడవరం గ్రామ వ్యవసాయ సహాయకులు మహమ్మద్ నూరుద్దీన్ యూసుఫీ , గ్రామ వ్యవసాయ సహాయకులు యార్లగడ్డ. నాగేశ్వరరావు, ఆర్.సుభాష్ , బి.స్వరూప, ఎం. శివకుమార్,మరియు చోడవరం గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉపసంచాలకులు ఎం. సౌభాగ్య లక్ష్మి గారు మొత్తం నివేదికను రాష్ట్రస్థాయిలో తెలియపరుస్తామని రైతులకు తెలియజేశారు.

# పాత పట్టిసం జెడ్పీ హైస్కూల్‌లో ఎస్‌ఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా

ఎస్‌ఎంసీ చైర్మన్‌గా కోడి సాయి చక్రధర్
వైస్ చైర్‌పర్సన్‌గా గేదెల అనసూయ



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 28** పోలవరం మండలం పాత పట్టిసం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్‌ఎంసీ) ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి.ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో ఎస్‌ఎంసీ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ఎస్‌ఎంసీ చైర్మన్‌గా కోడి సాయి చక్రధర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్‌పర్సన్‌గా గేదెల అనసూయ ఎన్నికయ్యారు.నూతన చైర్మన్, వైస్ చైర్‌పర్సన్‌తో పాటు కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి కమిటీ సభ్యులంతా సహకరించాలని ప్రధానోపాధ్యాయులు వి.ఎస్.ఎన్. మూర్తి సూచించారు.విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు కమిటీ కృషి చేయాలని ఆయన కోరారు.పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని నూతన ఎస్‌ఎంసీ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

# గూటాల జెడ్పీహెచ్‌ఎస్‌లో ఎస్‌ఎంసీ ఎన్నిక ఏకగ్రీవం

ఎస్‌ఎంసీ చైర్మన్‌గా చిక్కిరెడ్డి అప్పన్న దొర
వైస్ చైర్మన్‌గా మునకాల దేవిని



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 28** పోలవరం మండలం గూటాల జెడ్పీహెచ్‌ఎస్‌లో 2026--2028 సంవత్సరాలకు సంబంధించి పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్‌ఎంసీ) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎస్‌ఎంసీ చైర్మన్‌గా చిక్కిరెడ్డి అప్పన్న దొర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా మునకాల దేవిని ఎన్నుకున్నారు. సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.పాఠశాల అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.పాఠశాలలోని సమస్యల పరిష్కారానికి కమిటీ చొరవ చూపాలని కోరారు.నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు కూటమి పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.ఎస్‌ఎంసీ నూతన కార్యవర్గం సమర్థవంతంగా పనిచేసి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని నాయకులు కోరారు.

## కృత్తివె న్ను లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**కృత్తివెన్ను సెప్టెంబర్ 29 (మీ వార్త ప్రతినిధి)** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది : ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పల్లె పండుగ--3.0 కార్యక్రమంలో భాగంగా కృత్తివెన్ను మండలం కృత్తివెన్ను గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి, దశలవారీగా పూర్తి చేసేందుకు పల్లె పండుగ--3.0 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడేలా నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని, నిర్ణీత గడువులో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు పోలవరం జిల్లా పరిషత్ హై స్కూల్లో చైర్మన్గా గడ్డం కీర్తి



**గూడూరు సెప్టెంబర్ 29(మీ వార్త ప్రతినిధి)** గూడూరు పోలవరం గ్రామం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో జరిగిన ఎస్ఎంసి ఎన్నికల్లో చైర్మన్ గా గడ్డం కీర్తి వైస్ ఛైర్మన్ గా చలమల శెట్టి కిరణ్ కుమార్ ఎన్నికయ్యారు. వీరిని పోలవరం గ్రామం మాజీ సర్పంచ్ కారుపర్తి మల్లీబాబు ఎంపీటీసీ పిచ్చుక విజయుడు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కటకంవెంకన్న ఉపాధ్యక్షుడు దాసుప్రకాష్ రావు అభినందనలు తెలియజేశారు.

## స్కూల్ కమిటీ చైర్మెన్ గా అనంద్




**టి నర్సాపురం, సెప్టెంబర్ 29 ( మీ వార్త విలేఖరి ):** మండల పరిధిలోని రుద్రకోటరాజుగూడెం మండల పరిషత్ పాఠశాల విద్యాకమిటి చైర్మెన్ గా గుండే ఆనంద్ , వైస్ చైర్మన్ గా, కొత్తపల్లి అంజలి ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు సాగర్ తదితరులు.పాల్గొన్నారు

## కోనసీమ వైస్సార్సీపీ జడ్పీ చైర్మన్ రేసులో సుంకర చిన్న



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, సెప్టెంబర్,** 29అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిషత్ చైర్మన్ పదవిపై వైస్సార్సీపీ ఆసక్తికర చర్చ జరుగుతోంది. రాబోయే జడ్పీ చైర్మన్ పదవి జనరల్ కేటగిరీకి రిజర్వ్ అయితే, ఆ పదవికి వైసీపీ నుంచి అంబేద్కర్ కోనసీమ జిల్లా సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి సుంకర చిన్న పేరు పరిశీలనలో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.వైసీపీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న సుంకర చిన్నా జడ్పీ చైర్మన్ పదవి దక్కే అవకాశాలపై పార్టీ శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది.అదే సమయంలో వైసీపీ ప్రధాన నాయకులైనా పినిపే విశ్వరూప్ , పినిపే శ్రీకాంత్, చింతా అనురాధ, దంగేటి రాంబాబు, మొటూరి సత్యం కాపు లతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే జడ్పీ చైర్మన్ పదవికి తుది నిర్ణయం రిజర్వేషన్, పార్టీ అధిష్ఠానం నిర్ణయం, రాజకీయ సమీకరణాలపై ఆధారపడి ఉంటుందని తెలుస్తోంది.

## ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు

రెండవసారి ఛైర్మన్ గా దల్లి దుర్గారావు, వైస్ ఛైర్మన్ గా చిలక లక్ష్మి ఏకగ్రీవ ఎన్నిక



జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 29 ( మీ వార్త ప్రతినిధి ):లక్కవరం గ్రామ పరిధిలోని శ్రీ రాజా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై 25 మంది సభ్యులను ఎంపిక చేశారు. అనంతరం జరిగిన ఎన్నికలో ఇప్పటివరకు ఛైర్మన్ గా కొనసాగిన దల్లి దుర్గారావును మరోసారి ఛైర్మన్ గా, చిలక లక్ష్మిని వైస్ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.దుర్గారావు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## మల్లంపేటలో వినాయక చవితి సందర్భంగా భారీ అన్నదానం.



**రౌతులపూడి సెప్టెంబర్29:( నీ వార్త న్యూస్ ప్రతినిధి)** మండలంలోని మల్లంపేట గ్రామంలో వినాయక చవితి సందర్భంగా గ్రామస్తులు బారి అన్న దానం నిర్వహించారు. శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు శ్రీరంరెడ్డి శ్రీను, రాయిపురెడ్డి కన్నబాబు (ఆర్. కె ), బంగారు స్వామి నాయుడు పర్యవేక్షణలో గ్రామస్తులు అన్న సమారాధన నిర్వహించారు. బూరెలు గారెలు మరికొన్ని రకాల స్వీట్లు పులిహోర మరికొన్ని రకాల వంటలతో అన్నదానాన్ని నిర్వహించారు. మల్లంపేట గ్రామస్తులే కాక పరిసర గ్రామాల ప్రజలు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లంపేటలో నెలకొల్పిన వినాయకుని పలువురు రాజకీయ నాయకులు పెద్దలు దర్శించారు. పైల సాంబశివరావు. ఇటంశెట్టి భాస్కర్ బాబు జెడ్పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి, ఎంపీటీసీ రాయి ప్రసాద్ మరియు కొంతమంది నేతలు ఈ సందర్భంగా గణేశుని దర్శించి పూజలు నిర్వహించారు.

## గూడూరు కప్పల దొడ్డి పాఠశాల ఎస్ ఎమ్ సి.ఎన్నిక ఏకగ్రీవం

ఛైర్పర్సన్గా శ్రీ సుంకర విజయ సూర్య కుమారి



**గూడూరు సెప్టెంబర్ 29 (మీ వార్త ప్రతినిధి)** గూడూరు కప్పల దొడ్డి పాఠశాల ఎస్ ఎమ్ సి.ఎన్నిక ఏకగ్రీవం గూడూరు మండలం కప్పలదొడ్డి పాఠశాలలో మంగళవారం నిర్వహించిన పాఠశాల నిర్వహణ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. కమిటీ ఛైర్పర్సన్గా శ్రీ సుంకర విజయ సూర్య కుమారి , ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## ఎస్ ఎస్ సి చైర్మన్, వైస్ చైర్మన్ ఏకగ్రీవ ఎన్నిక



**పెడన సెప్టెంబర్ 29 (మీ వార్త ప్రతినిధి)** పెడన మండలం కాకర్లమూడి, కాకర్లమూడి పాలెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ ఎమ్ సి)చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. రెండు పాఠశాలలకు చైర్మన్ లు గా గుడిసే నరసింహా స్వామి, లింగం రత్నకుమారి, వైస్ చైర్మన్ లు గా పరసా గోవిందమ్మ, ముచ్చు నరసమ్మ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కమిటీ సభ్యుల సహకారంతో కృషి చేస్తామని వారు తెలిపారు.

## మామిడికుదురు హై స్కూల్ చైర్మన్ గా - వేగి శ్రీనివాస్



**మామిడికుదురు సెప్టెంబర్ 29( మీ వార్త విలేఖరి రవి)** మామిడికుదురు గోకవరపు ధనాధిపతి హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గా వేగి శ్రీనివాస్ నియమించబడ్డారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఇంటి మహేంద్ర సొసైటీ డైరెక్టర్ మట్టా సత్తిబాబు సీనియర్ నాయకులు రుద్ర శీను ,కటకంశెట్టి కృష్ణ, ఈతకోట రమణ , కాట్రేంపాడు నాగేంద్ర , బత్తుల శేఖర్ పాల్గొన్నారు

## స్వర్ణ గ్రామంలో ఆధార్ కేంద్రాన్ని తనిఖీలు చేసిన

ఎంపీడీవో జి. మణికుమారి



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 28** పోలవరం మండలం ఎల్ఎన్డీ పేట పరిధిలోని స్వర్ణ గ్రామంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు.స్వర్ణ వార్డులోని ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీవో జి. మణికుమారి పరిశీలించారు.కేంద్రంలో ప్రజలకు అందుతున్న ఆధార్ సేవలపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు ఆధార్ సేవలు సక్రమంగా, సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డిప్యూటీ ఎంపీడీవో టి. విజయకుమారితో కలిసి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి, పారిశుధ్య పనులను అధికారులు పరిశీలించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అర్హులైన ప్రజలకు సకాలంలో అందేలా చూడాలని తెలిపారు.గ్రామంలో పారిశుధ్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## పల్లె పండుగ--3.0తో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

రూ.11,085 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం --

ఏపీ స్పోర్ట్స్ ఆథారిటి డైరెక్టర్

కొవ్వాసు జగదీశ్వరి




**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 28** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని ఏపీ క్రీడా సంస్థ డైరెక్టర్, పోలవరం నియోజకవర్గ టీడీపీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి తెలిపారు. రూ.11,085 కోట్లతో పల్లె పండుగ--3.0 అభివృద్ధి పనులకు శ్రీకారం. రూ.10,250 కోట్లతో 25,500 కిలోమీటర్ల రహదారుల అభివృద్ధి. రూ.300 కోట్లతో మినీ గోకులాల నిర్మాణం. రూ.225 కోట్లతో 50 వేల ఎకరాల్లో ఉద్యానవనాల అభివృద్ధి.రూ.1,100 కోట్లతో డ్రైనేజీ పనులు.రూ.200 కోట్లతో గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పల్లె పండుగ--3.0 ద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత లభిస్తోందన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను మెరుగుపరచడం అభినందనీయమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థుల సమిష్టి భాగస్వామ్యంతో ప్రతి గ్రామాన్ని సౌకర్యవంతంగా, స్వచ్ఛంగా, అభివృద్ధి చెందిన గ్రామంగా తీర్చిదిద్దాలని జగదీశ్వరి ఆకాంక్షించారు.

## విద్యాకమిటి చైర్మెన్ గా మంగాదేవి

అభినందనలు తెలిపిన కూటమి నాయకులు



**సెప్టెంబర్ 29 ( మీ వార్త విలేఖరి ):** మండల పరిధిలోని కె పెదపూడి గ్రామం లో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ గా గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకురాలు నముదూరి మంగాదేవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఈమె తో పాటు కమిటీ సభ్యులను కూటమి నాయకులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యస్ సి సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు కూటమి నాయకులు గోలకోటి నరేష్,వాసర్ల చిన్న, మంద రాజేష్ పెచ్చెట్టి హరిబాబు, పెయ్యేటి చిన్ని, చిక్కం యేసు, గుద్దటి శీను,చిక్కం పల్లం రాజు, నేదునూరి పెద్దిరాజు,చేట్ల రవి నవుడూరి వెంకటేష్ తదితరులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యాకమిటి చైర్మెన్ గా రాయల్ రమేష్,వైస్ చైర్మెన్ గా శ్రావణి



**టీ నర్సాపురం, సెప్టెంబర్ 29 (మీ వార్త విలేఖరి):** ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం తిరుమల దేవి గ్రామంలో ఎంపీపీ పాఠశాల లో జరిగిన విద్యాకమిటి ఎన్నికల్లో చైర్మెన్ గా రాయల్ రమేష్ వైస్ చైర్మెన్ గా శ్రావణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వీరికి కూటమి నాయకులు అభినందనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కి కృషి చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి మాజీ చైర్మన్ అబ్బ దాసరి నాగబాబు తెలుగుదేశం రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు తోట లక్ష్మీనారాయణ,అబ్బ దాసరి చిన్న వెంకటేశ్వరరావు, (పండు) గొల్లపల్లి నాగాంజనేయ, పోలవరం నియోజకవర్గ ఏఎంసి డైరెక్టర్ జట్ల సత్యనారాయణ,తోట రామకృష్ణ నాయుడు,దాసరి పుల్లారావు, మండల బిజెపి నాయకులు పెనుగొండ రామలింగేశ్వర రావు, బిజెపి జిల్లా ఎస్సీ మోర్చ జనరల్ సెక్రెటరీ రాయల నాగమల్లేశ్వరరావు, అబ్బ దాసరి ప్రసాద్, చిలక వినయ్ కుమార్ తో పాటు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీడీపీ ఇంచార్జి అనందసాగర్ కు అభినందనలు తెలిపిన కృష్ణ చైతన్య



**అంబాజీపేట, సెప్టెంబర్ 29 ( మీ వార్త విలేఖరి ):**పి. గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గా నియమితులైన మోగా ఆనంద్ సాగర్ కు మండల తెలుగు యువత అధ్యక్షులు జోగి కృష్ణ చైతన్య పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మీ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, మండల తెలుగు యువత దరుపున పూర్తిగా అండగా ఉంటామని తెలిపారు .కార్యకర్తలకు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిచాలని కోరుకుంటున్నానని, మీకు అప్పగించిన ఈ నూతన బాధ్యతలలో మీరు ఎల్లప్పుడూ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# మహిళల భద్రతపై జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు.

**విద్యార్థులకు అవగాహన కల్పించిన మహిళా వింగ్ డిఎస్పి బి వేణుగోపాల్.**

**అనంతగిరి, సెప్టెంబర్ 29 ( మీ వార్త )** మహిళల భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసినట్లు,ఆపదలో ఉన్న మహిళలకు ఉమెన్ వింగ్ పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పాడేరు మహిళా విభాగ డిఎస్పి బి వేణుగోపాల్ భరోసా ఇచ్చారు.మహిళల భద్రతపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆయన మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆపద కాలంలో ఆదుకునే విధంగా వన్ స్టాప్ సెంటర్లను జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వన్ స్టాప్ సెంటర్లలో మహిళల భద్రతకు పూర్తి రక్షణ ఉంటుందని,వారు ఎదుర్కొంటున్న సమస్యలపై కౌన్సిలింగ్ లతోపాటు న్యాయపరమైన సహకారము లభిస్తుందని ఆయన తెలిపారు.అదే విధంగా ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ను ఇన్స్టాల్ చేసుకోవాలని సూచించారు.ఈ శక్తి యాప్లో అత్యవసర సమయాలలో ఎస్ ఓ ఎస్ బటన్ ప్రెస్ చేయడం ద్వారా సమాచారం పోలీసు వ్యవస్థకు చేరి తక్షణమే వారు







సమీప పోలీసులను అప్రమత్తం చేసి మహిళలకు రక్షణ కల్పించే ఏర్పాట్లను చేస్తారని వివరించారు.కేవలం అత్యవసర సమయాల్లో మాత్రమే కాకుండా మహిళలకు కావలసిన న్యాయ సలహాలను ఈ యాప్ ద్వారా పొందవచ్చునని వివరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వీటిపై అవగాహన కల్పించి శక్తి యాప్ ని వినియోగించేలా చూడాలని ఆయన సూచించారు.అనంతరం మండలంలోని మహిళా సంరక్షణ కార్యదర్శులతో మాట్లాడి గ్రామాల్లో ప్రతి వారు శక్తి యాప్ ని వినియోగించేలా చూడాలని వారికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రమీల, అధ్యాపకులు తవిటి నాయుడు,కవిత అనంతగిరి సబ్ ఇన్స్పెక్టర్ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో మండల స్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం

**తల్లాడ మీ వార్త ప్రతినిధి.29.9.2026**
తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో ఈ రోజు మండల స్థాయి అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గౌరవ సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపాలపేట సర్పంచ్ శ్రీమతి తాళ్ళ సుధారాణి మాట్లాడుతూ నరసింహా రావు పేట ఒ గోపాలపేట లోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించాలని కోరారు, తదుపరి అడిషనల్-ాజణూా పద్మావతి మరియు సూపర్వైజర్ సందర్శిస్తామని హామీ ఇచ్చారు. కులాంతర వివాహాలు చేసుకున్న దళిత అభ్యర్థులకు స్వయం ఉపాధి కల్పన కోసం 2,50,000 ప్రోత్సాహక నగదు ఆర్థిక సహాయం ఉందని విదేశాలకు వెళ్లు విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసే అవకాశం ఉందని ఎస్సీ అభివృద్ధి సంక్షేమ శాఖ సహాయ అధికారి యం వీరన్న వివరించారు, ఈ సందర్భంగా సర్పంచులు కొడవటిమెట్ట , అన్నారుగూడెం, గోపాలపేట చర్చలో పాల్గొన్నారు. తల్లాడ సర్పంచ్ గారు ఎస్సీ బాలికల హాస్టల్ లో మంచి నీటి బోర్ వేయాలని కోరారు, గాంధీనగర్ తండా లో విద్యుత్ సరఫరా పై ఏఈ గారిని ప్రశ్నించి సమాధానం





పొందారు, ఏఈ హౌసింగ్ ఇందిరమ్మ ఇళ్ల ప్రగతి నివేదిక సమర్పించారు, 103 గృహాల నిర్మాణాలు గృహ ప్రవేశాల స్థాయి కి తీసుకురావాలని గౌరవ సర్పంచ్ లను, ఇందిరమ్మ కమిటీ సభ్యులను, పంచాయితీ కార్యదర్శులను సకాలంలో పూర్తి చేయాలని కోరారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ఎంపీడీవో సమీక్షించారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని అధికారులకు, సర్పంచ్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా ప్రత్యూష, వెటర్నరీ డాక్టర్ రాజు, మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్,వ్రూా హరి క్రిష్ణ హార్టీ కల్చర్ అధికారి వినోద, ఇరిగేషన్ ఇంజనీర్ నవ్య, =ఔ ఏఈ హనుమంత్,-ూావీ రవి,ూాూ కోటయ్య మండల విద్యాశాఖ అధికారి సెలవులో ఉన్నందున చర్చ జరగలేదు, పంచాయితీ రాజ్ శాఖ ఇంజనీర్ శిక్షణ లో ఉన్నందున చర్చ జరగలేదు, మత్స్య శాఖ, సహకార శాఖ క్షేత్ర స్థాయి అధికారులు రానందున చర్చ జరగలేదు... జిల్లా మత్స్య శాఖ అధికారి మరియు మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ సెలవులో ఉన్నందున ప్రత్యేక పరిస్థితుల్లో ఎంపీడీఓ అధ్యక్షత వహించారు..

# పేదల వైద్యానికి సీఎం సహాయ నిధి అండ110 మంది లబ్ధిదారులకు రూ.40.93 లక్షల ఆర్థిక సాయం

**నర్సాపురం : సెప్టెంబర్ 29 మీ వార్తా జిల్లా ప్రతినిధి.**
నరసాపురం: అనారోగ్యంతో వైద్య చికిత్స చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) అండగా నిలుస్తోందని గౌరవ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ అన్నారు.నరసాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని 110 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.40,93,614 విలువైన చెక్కులను ఎమ్మెల్యే శ్రీ బొమ్మిడి నాయకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, వారి ఆరోగ్య పరిస్థితులు, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్సలు అవసరమైన సమయంలో ఆర్థిక భారం కొంత మేర తగ్గించేందుకు ప్రభుత్వం జవీ=ఖీ ద్వారా సహాయం అందిస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జవీ=ఖీ అత్యవసర పరిస్థితులు, వైద్య చికిత్సల వంటి సందర్భాల్లో అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందించే ప్రభుత్వ పథకం. "ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆర్థిక స్తోమత లేక వైద్యం చేయించుకోలేని కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలవడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని శ్రీ బొమ్మిడి నాయకర్ అన్నారు.నరసాపురం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా వైద్యపరమైన అత్యవసర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అందుబాటులో ఉన్న సహాయాన్ని అందించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా 110 మంది లబ్ధిదారులకు



రూ.40,93,614 ఆర్థిక సహాయం అందడంతో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ కి ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే శ్రీ బొమ్మిడి నాయకర్కు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన సబ్ స్టేషన్ లో ప్రారంభించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**తిరువూరు సెప్టెంబర్ 29 (మీ వార్తా ప్రతినిధి)** తిరువూరు నియోజకవర్గం ఏ. కొండూరు లో నూతనంగా 95 కోట్ల వ్యయంతో నూతన సబ్ స్టేషన్ ని నిర్మించడం జరిగింది. ఈ సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు,ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) తో కలిసి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు.అనంతరం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ కొరత లేదని ప్రజలపై అదనపు భారం మోపలేదని మంత్రి తెలిపారు. వ్యవసాయానికి మరియు పరిశ్రమలకు ఆటంకం కలగకుండా ఈ ప్రభుత్వంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.గత ప్రభుత్వంలో సబ్ స్టేషన్ నిర్మాణం చేయకుండా ప్రారంభ దశలోనే



వదిలేసిన సబ్ స్టేషన్లను ఈప్రభుత్వం వచ్చిన తర్వాత త్వరతగితిన పూర్తి చేసి వినియోదాలకు అందుబాటులో తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం కి 150 ఏళ్లు... పోలవరం విజ్ఞాన భారతి లో ఘనంగా వందేమాతరం ఆలాపన

కరస్పాండెంట్ కొమ్మిశెట్టి వెంకటేశ్వరరావు




**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 29**
పోలవరం స్థానిక విజ్ఞాన భారతి హై స్కూల్ నందు కరస్పాండెంట్ కొమ్మిశెట్టి వెంకటేశ్వరరావు మరియు ప్రధానోపాధ్యాయురాలు సంతోషి దుర్గా భవాని అధ్యక్షతన వందేమాతర గీతానికి 150 ఏళ్లు నిండినందున అట్టహాసంగా దేశభక్తి విద్యార్థుల్లో పెంపొందించడానికి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామ పెద్దల సమక్షంలో 150 ఏళ్లు మన జాతీయ గీతాన్ని అందరూ కలిసి ముక్తకంఠంతో ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సంతోషి దుర్గ భవాని, కరస్పాండెంట్ కొమిశెట్టి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, రేణుక, ఆశ్లేష, భావన, రజియా, తులసి, మద్దు. శ్రీనివాస్ గుప్తా(సాయి) మరియు విద్యార్థులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆశ్రమ ఉన్నత పాఠశాల-2 నూతన ఎస్ఎంసి చైర్మన్గా అప్పలరాజు స్వాబి

**ఉపాధ్యక్షురాలిగా డి. జ్యోతి ఎన్నిక**
**పాఠశాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాం.**
**నూతన కమిటీ వెల్లడి.**

**అనంతగిరి,సెప్టెంబర్ 29 ( మీ వార్త )** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల-2 లో మంగళవారం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ అధ్యక్షతన ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.ఈ ఎన్నికల్లో పాఠశాల నూతన ఎస్ఎంసి చైర్మన్గా అప్పలరాజు స్వాభి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే ఉపాధ్యక్షురాలిగా డి.జ్యోతి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్,ఉపాధ్యక్షులకు పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ అప్పలరాజు స్వాభి,ఉపాధ్యక్షురాలు జ్యోతి మాట్లాడుతూ..పాఠశాల ప్రగతికి,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు పూర్తి తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థుల చదువులో ప్రగతి,రోజువారీ హాజరు శాతాన్ని పెంచడం,డ్రాప్ ఔట్ల (బడి మానేసే పిల్లల) నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పాఠశాల మౌలిక వసతుల కల్పనతో పాటు,వసతి గృహ (హాస్టల్) సౌకర్యాల మెరుగుదలకు,విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు తగిన బాధ్యతలు తీసుకుని,ఆశ్రమ పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని వారు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మచిలీపట్నం 2 డివిజన్ భారతీయ జనతా పార్టీ ఇన్చార్జిగా

**సిద్దినేని శ్రీ సత్య సాయిబాబా**



**మచిలీపట్నం సెప్టెంబర్ 29(మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నం 2 డివిజన్ భారతీయ జనతా పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన సిద్దినేని శ్రీ సత్య సాయిబాబా.రెండో డివిజన్ ఇన్చార్జిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్ నుండి నియామక పత్రాన్ని స్వీకరిస్తున్న సిద్ధినేని

# ప్రశాంతంగా ముగిసిన విద్యా కమిటీ ఎన్నికలు



**కుకునూరు సెప్టెంబర్ 29 (మి వార్తా ప్రతినిధి)** కుకునూరు మండల పరిధిలో ఉన్న 65 పాఠశాలల్లో ప్రశాంతంగా విద్యా కమిటీ ఎన్నికలు జరిగాయి.పోలీసుల పర్యవేక్షణలో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయటం జరిగింది మండల పరిధిలోని మొత్తం 65 ప్రభుత్వ పాఠశాలల్లో నిబంధనల మేరకు ఎన్నికల ప్రక్రియను అధికారులు నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులు ఎన్నికల్లో పాల్గొని తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తయింది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఎన్నికల సందర్భంగా ఆయా పాఠశాలల వద్ద పోలీసు అధికారులు సహకారం తో బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షించారు. మండల విద్యాశాఖ అధికారులు, గిరి భగవాన్ దాస్, ధనలక్ష్మి, ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల సురేష్, ాx రాజారెడ్డి పోలీస్ సిబ్బంది సమన్వయంతో ఎన్నికల నిర్వహణను ప్రత్యేక అధికారులను ఏర్పాటుచేసి ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఎన్నిక పూర్తి చేశారు.

## మగటపల్లి విద్యా కమిటీ చైర్మన్ గా- నామన శ్రీనివాస్ '



**మగటపల్లి సెప్టెంబర్ 29( మీ వార్త విలేఖరి రవి).** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం మగటపల్లి గ్రామంలోని శ్రీ నామన రామానుజమ్మ సుబ్బారాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ (ఎస్ యం సి) ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ కమిటీ మరియు కమిటీ సభ్యులను మగటపల్లి గ్రామంలోని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ నామన రాంబాబు గారి స్వగృహమునందు కమిటీ ని ఘనంగా సన్మానించడం జరిగినది. 1.నావీజ చైర్మన్ నామన శ్రీనివాస్ ,2.వైస్ చైర్మన్ ఉంగ్రు ఎస్తేర్ .సభ్యులు::3.లంకపల్లి ఇమేనియల్,4.ములపర్తి బుజ్జిబాబు.5.ముస్కుడి రత్నం రాజు.6.ముస్కుడి నాగలక్ష్మి .7.చొప్పల దుర్గాభవాని 8.బోలిశెట్టి మంగతయారు9.ఆచంట నాగేశ్వరావు10.బోలిశెట్టి వీరవేణి11.అడబాల వెంకన్న12.కావాడి మారుతీ 13.బొంతు రాంబాబు 14.కట్టా ధర్మారావు 15.గోగి గోపాలకృష్ణ 16.పాలిపి లక్ష్మి లను ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఈదరాడ పి ఏ సి ఎస్ చైర్మన్ బోలిశెట్టి జగదీశ్ కుమార్ బోలిశెట్టి జయరాం బోలిశెట్టి ఏసుబాబు నామన నాగేశ్వరావు సూరిశెట్టి వెంకటేశ్వరావు కుంపట్ల బాబ్జి చింతక్రింద శ్రీనివాస్ భూపతి శ్రీనివాస్ కందేళ్ల రామకృష్ణ నామన నాని బోలిశెట్టి నాగభూషణం బొంతు రవి వర్మ నిమ్మకాయల సాయి వడ్లపాటి పెద్దిరాజు బోలిశెట్టి పెద్దిరాజు నిమ్మకాయల నాయుడు మేడేపల్లి సాయి నామన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండ జడ్ పి హై స్కూల్ ఎస్ఎమ్ సినూతన చైర్మన్ గా మాతాప్రభు



**కోరుకొండ సెప్టెంబర్29 (మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండల కేంద్రంజిల్లాపరిషత్ హైస్కూల్ నూతన ఎస్ ఎమ్ సి చైర్మన్ గామాతాప్రభూ, వైస్ చైర్మన్ గా చోడసాని వీర వెంకటలక్ష్మి, సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్ ఎస్ మణికుమార్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాతాప్రభు మాట్లాడుతూ.. సుమారు 600మంది స్టూడెంట్స్ ఉన్న స్కూల్ కి తనను పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్గా ఎన్నుకున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఎన్డీఏ కూటమి పెద్దలు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులురాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరికి, రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, బిజెపి కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకువారిదివ్య ఆశీస్సులతో ఎస్ఎంసి నూతన కమిటీ చైర్మన్ గా ఎన్నుకోవడం పై వారందరికీ పేరుపేరునాప్రత్యేకమైన కృతజ్ఞతలుతెలియజేసుకుంటున్నానన్నారు. ఇదిలా ఉండగా మండలంలో 55 పాఠశాలలకు గాను ఐదు పాఠశాలలో ఏకగ్రీవంగా ఎస్ఎంసి ఎన్నికలు జరిగాయి. ఐదు పాఠశాలల్లో వివిధ కారణాలతో ఎన్నిక నిలిచిపోయింది. మిగిలిన పాఠశాలలను సాఫీగా ఎన్నికలు నిర్వహించారు.

## జన సైనికునికి అండగా ఎమ్మెల్యే బొలిశెట్టి, జనసేన పార్టీ



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 29 (మీ వార్త ప్రతినిధి)** పెంటపాడు మండలం ఆకుతీగపాడు గ్రామానికి చెందిన జనసేన నాయకుడు, సాధక్ మొఖమాట్ల వెంకట ముత్యాలరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆ ఘటనలో చేయి, దవడ ఎముక విరిగాయి. చేతికి వైద్యులు శస్త్ర చికిత్సను చేశారు. కానీ దవడ ఎముక బలంగా విరగడంతో అతను ఏమి తినలేని, మాట్లాడలేని స్థితిలో ఉన్నట్లు జనసేన పార్టీ పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్లా బాబీ, ద్వారకాతిరుమల పాలకమండలి సభ్యురాలు కసిరెడ్డి మధులత లు పార్టీ తరఫున బాధితునికి అండగా నిలిచి ఈ ప్రమాద సంఘటనను పూర్తి వివరంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు వివరించారు. తక్షణమే స్పందించిన ఆయన విచారం వ్యక్తం చేసి, తమ జనసేన కుటుంబీకులు ఇబ్బంది పడరాదని, వారికి అండగా నిలబడి తామున్నామని భరోసా ఇవ్వాల్సిన బాధ్యత తమపై ఉందని ఎమ్మెల్యే ఆయన కుమారుడు జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ ద్వారా జన సైనికునికి దవడ శస్త్ర చికిత్స నిమిత్తం రూ 1,15,000 లు పంపించగా, ఆ ఆర్థిక సహాయాన్ని యువనేత రాజేష్ చేతుల మీదుగా బాధితునికి అందజేశారు. ఆపదలో అండగా నిలిచిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, యువనేత రాజేష్, జనసేన పార్టీ కి ముత్యాలరావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు పుల్లా బాబీ, ద్వారకాతిరుమల పాలకమండలి సభ్యురాలు కసిరెడ్డి మధులత, మాజీ ఎంపీపీ కట్టు బోయిన వెంకటలక్ష్మి కృష్ణ ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ కొవ్వూరి లక్ష్మణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొణతాల వెంకట్రావు, కొల్లూరి బాబు, బుద్ధన ధనరాజు, దాసం వెంకటేశ్వర్లు, ఆకుల నాని తదితరులు పాల్గొన్నారు.

## లూటుకూర్రు హై స్కూల్ చైర్మన్ గా మోటూరి బావన ఋషి



**మామిడికుదురు సెప్టెంబర్ 29( మీ వార్త విలేఖరి రవి).** మామిడికుదురు మండలం లూటుకూర్రు నూతన విద్య కమిటీ చైర్మన్ గా మోటూరి భావన ఋషి, వైస్ చైర్మన్ గా పొలమూరి లక్ష్మి నియమించబడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు మద్దాల కృష్ణమూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనం బాబు, మాజీ సర్పంచ్ అడబాల తాతకాపు,మాజీ ఎంపీటీసీ సభ్య లు నా మన వెంకటేశ్వర శ్వరావు, ఉప సర్పంచ్ కోట బ్రహ్మానంద, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మరియు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుద

## గణపతి నవరాత్రులు నిర్వహించి జోడుగుడుల దేవస్థానం డైరెక్టర్ తోట పవన్ కుమార్



**మచిలీపట్నం సెప్టెంబర్ 29 (మీ వార్త ప్రతినిధి)** చిలకలపూడి లక్ష్మణరావుపురం లోగణపతిని ప్రతిష్టించి నవరాత్రులు నిర్వహించి జోడుగుడుల దేవస్థానం డైరెక్టర్ తోట పవన్ కుమార్ లిలాదుర్గా భవాని ఆధ్వర్యంలో ఈరోజు వేలాదిమందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు మహిళ భక్తులతో కలిసి అన్న ప్రసాద వితరణ చేశారు అనంతరం గడ్డం రాజు మాట్లాడుతూ రాష్ట్రమంతా అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని చిలకలపూడి లక్ష్మణరావు పురం లో ఈరోజు అన్న ప్రసాద వితరణ వేలాదిమందికి నిర్వహించడం సనాతన ధర్మ విశిష్టతనుతెలియజేసిందన్నారు ముఖ్యంగా మహిళా భక్తుల సేవలు అభినందనీయమని గడ్డం రాజు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు డివిజన్ ఇంచార్జ్ తిరుమలశెట్టి రాజు ,అచ్యుత,విజయలక్ష్మిరోజా,దరియాబి,సాయి, మహిళా భక్తులు పాల్గొన్నారు తదితరులుపాల్గొన్నారు.జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డం రాజు

## ఏకగ్రీవంగా విద్యాకమిటి ఎన్నికలు



**పెద్దాపురం, సెప్టెంబర్ 29 (మీ వార్త ప్రతినిధి)** మండల పరిధిలోని పులిమేరు గ్రామంలో ఎంపీయుపీ మోడ్రన్ ప్రైమరీ పాఠశాల నందు జరిగిన విద్యా కమిటీ ఎలక్షన్ లో భాగంగా జనసేన నాయకులు డిసిసి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు తో సమక్షంలో ఏకగ్రీవంగా చైర్మన్ గా సుంకర అరుణ వైస్ చైర్మన్ అయితే నాగు ఎన్నికయ్యారు. మరియు జనసేన గ్రామ నాయకులు వంగలపూడి దుర్గాజి, మాగాపు చిన్న, దొడ్డిపడ్డి బుజ్జి సుంకర గంగా చక్ర ,సుంకర అప్పన్న ,దాడి దొర, రాచకొండవెంకటేష్ ,గడ్డం రాజు వారి సమక్షంలో ఎలక్షన్ అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు.

## ఎస్ఎంసీ ఎలక్షన్లో ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్లు



**ముమ్మిడివరం సెప్టెంబర్ 29 మీవార్త ప్రతినిధి** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం చెయ్యేరు గున్నేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన ఎస్ఎంసీ ఎలక్షన్లో చైర్మన్ గా బోగిశెట్టి శ్రీనివాసరావు మరియు వైస్ చైర్మన్ గా దాసరి రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.ఈ ఎస్ఎంసీ ఎలక్షన్స్ కు కన్వీనర్ గా ప్రధానోపాధ్యా యులు బడుగు బాబూరావు వ్యవహరించి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఏఎంసీ చైర్మన్ గోలకోటి దొరబాబు పాల్గొని కొత్తగా ఎన్నికైన కమిటీకి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గొలకోటి భాస్కర రామమూర్తి,యాళ్ల ఉదయ్ గొలకోటి తాతాజీ గాలిదేవర స్వామినాయుడు,సకిలే వెంకటేశ్వరరావు,గొలకోటి నారాయణరావు,గొలకోటి ఆంజనేయులు,సుంకర శ్రీనివాస్,తోట బాబి ఎన్.వి.వి నాగేశ్వరరావు,ఉపాధ్యాయులు కె.వి.వి.సత్యనారాయణ అడబాల రత్నాజీ,పాము సత్యనారాయణ తోట నాగమణి,కె.కృపావరం, ఏ.వి.వి.ఎస్.మూర్తి,కె.నాగరత్నం మరియు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిపిబి స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ గా సురగాల రాంబాబు



**పెంటపాడు సెప్టెంబర్ 29 ( ప్రభ న్యూస్)** పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎంసి) ఎన్నికలు నిర్వహణలో భాగంగా మంగళవారం ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాల పెంటపాడు నందు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాట్ల పద్మజ ఆధ్వర్యంలో ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో తొలుత 15 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించగా కమిటీ సభ్యులు సురగాల రాంబాబు ను చైర్మన్ గా, సిహెచ్ విజయదుర్గ ను వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు పాఠశాల పూర్వ విద్యార్థిగా కళింగ లక్ష్మణరావు ను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసి పాలకవర్గానికి పీఎం శ్రీ పాఠశాల నోడల్ అధికారి డా. టీవీ రామకృష్ణ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం పద్మజ, మాజీ చైర్మన్ లక్ష్మణరావు మాట్లాడుతూ నూతన కమిటీ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం సారథ్యంలో విద్యామంత్రి నారా లోకేష్ కొత్తవరబడిన సృష్టిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నారని తెలిపారు. ఎస్ఎంసి చైర్మన్ సురగాల రాంబాబు మాట్లాడుతూ పాఠశాల అభ్యున్నతికి కమిటీ సభ్యులను కలుపుకొని, ఉపాధ్యాయుల సూచనలు సలహాలు మేరకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు.నూతన కమిటీ సభ్యులు కె కుమారి, ఎం సుజాత, కే సత్యవతి, కే సంధ్యారాణి, బి సునీత, ఎం శ్రీదేవి, కె ప్రసన్న, ఎస్ సుబ్బారావు, బి రవీంద్రబాబు, ఎస్ విష్ణు కుమార్ రెడ్డి, ఎస్కే అబ్దుల్లా, ఎం సురేష్, ఎం లీలా కృష్ణ, ఉపాధ్యాయులు మల్లవెల్లి ఎస్ ఎన్ వి ప్రసాద్, వేంద్ర శ్రీనివాస్ కుమార్, నల్లి పోసియ్య, పంజా సీతా దేవి, జి పద్మలత, పిడి విగ్నేష్, కె కిరణ్మయి, నాగ మల్లిక విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పాఠశాల (ఎస్ ఏం సి )విద్యా కమిటీ ఎన్నికలు.

**అనంతగిరి మండల విద్యాశాఖ అధికారి కిల్లో బాలాజీ.**





**అనంతగిరి సెప్టెంబర్ 29 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని అనంతగిరి మండల విద్యాశాఖ అధికారి కిల్లో బాలాజీ తెలిపారు.అనంతగిరి మండల వ్యాప్తంగా ఉన్న 174 పాఠశాలలో నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల్లో మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ ఏం సి ) పాఠశాల యాజమాన్య కమిటీ పునర్వ్యవస్థీకరణ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సాహంగా ముగిశాయన్నారు. ఈ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తేదీ 29 -9 -2026 మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ప్రధానోపాధ్యాయుల నేతృత్వంలో సభ్యుల ఎన్నిక చేతులెత్తే పద్ధతి ద్వారా పలుచోట్ల ఏకగ్రీవంగా జరిగిందని విద్యాశాఖ అధికారి కిల్లో బాలాజీ వెల్లడించారు.చైర్మన్,వైస్ చైర్మన్ ఎంపిక" ఎన్నుకోబడిన తరువాత సభ్యుల నుంచి పాఠశాల కమిటీ చైర్మన్,వైస్- చైర్పర్సన్లను ఎన్నుకుని ప్రమాణ స్వీకారం చేయించడం జరిగిందన్నారు. ఇందులో మహిళల ప్రాతినిధ్యం నూతన మార్గదర్శకాల ప్రకారం కమిటీలలో 50 శాతం స్థానాలను మహిళలకు కేటాయించాడం జరిగిందన్నారు.పదవీకాలం కొత్తగా ఎన్నుకోబడిన పాఠశాల యాజమాన్య కమిటీలు రెండేళ్ల పాటు (2026 - 2028) బాధ్యతల్లో కొనసాగుతారన్నారు.ఈ కమిటీలు పాఠశాల మౌలిక వసతుల కల్పన,విద్యా ప్రమాణాల మెరుగుదల,నిధుల వినియోగం మరియు నాణ్యమైన విద్య అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని విద్యాశాఖ అధికారి బాలాజీ పేర్కొన్నారు.

## స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ గా.గంగుల రమేష్.



**జీలుగుమిల్లి,( మీ వార్త ప్రతినిధి)** జీలుగుమిల్లి మండల కేంద్రంలో గల హైస్కూల్లో మంగళవారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహించగా, స్కూల్ కమిటీ చైర్మన్ గా గంగుల రమేష్ ,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, వైస్ చైర్మన్ గా ఎర్రమల జ్యోతి ఎన్నికైనట్లు, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, పి. చంద్రావతి తెలిపారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ ,గంగుల రమేష్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు తీసుకునే అన్ని అంశాలపై సహకరిస్తామని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## గంగలకుర్రు హై స్కూల్ చైర్మన్ గా కామిడి దుర్గ దేవి




**అంబాజీపేట సెప్టెంబర్ 29(మీ వార్త విలేఖరి రవి).** అంబాజీపేట మండలం గంగలకుర్రు హైస్కూల్ నందు విద్య కమిటీ చైర్మన్ గా కామిడి దుర్గ దేవి నిర్మించబడ్డారు, ఉప చైర్మన్ వాసంశెట్టి సత్యనారాయణ నిర్మించబడ్డారు ఈ కార్యక్రమంలోగాకమీడీ అబ్బు ,దొనబోయిన బాబులు, కాగితాపల్లి సుబ్బారావు,తరివెట్ల శ్రీనివాసరావు,అరిగెల రామచంద్రరావు,నెల్లి చిన్న వెంకటేశ్వరరావు,వంగ చిన్న ,దొమ్మేటి నాగన్న ,పితాని కలి ,పలివెల సుబ్రహ్మణ్యం,ఓరుగంటి వెంకట్రావు, కాగితపల్లి సుబ్బారావు, అరస ఆంజనేయుడు హెచ్ఎం దుర్గా ప్రసాద్ మరియు కూటమి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు..

**జీలుగుమిల్లి, ( మీ వార్త ప్రతినిధి)** మండలం లోని రాసన్నగూడెం గ్రామంలో మంగళవారం,వైసిపి మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీకాలం పూర్తయిన ,జడ్పీటీసీ, ఎంపీటీసీలు,సర్పంచుల సన్మాన కార్యకమానికి ముఖ్య అతిధులుగా పోలవరం,మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ,నియోజకవర్గ పరిశీలకులు కనుమూరి శివరామరాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా, తెల్లం బాలరాజు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో, ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి, జీలుగుమిల్లి మండలంలోని, 12 పంచాయతీల్లో వైయస్సార్సీపి జండా ఎగరవేయాలని నాయకులకి కార్యకర్తలకి పిలుపునిచ్చారు, కూటమి ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలలో ప్రజలు విసుగు చెందారని, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యారని నిరుద్యోగ భృతి, అలాగే మహిళలకు ప్రతినెల 15 వందల రూపాయలు, 50 సంవత్సరాలు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు పింఛన్ ఇస్తానని ఎన్నికల్లో వాగ్దానం చేసి, మాట తప్పారని మండిపడ్డారు,





సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అంటూ కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు, రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్కురాజ్యాంగం నడుస్తుందని అన్యాయాలపై ప్రశ్నించిన వైసీపీ నాయకుల పై కార్యకర్తల పై అనేక అక్రమ కేసులు పెట్టి నిర్బంధించడమే కాకుండా, భౌతిక దాడులకు దిగుతున్నారని ధ్వజమెత్తారు,

2029 లో వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని ,జగన్మోహన్ రెడ్డి 2.0 ఎలా ఉంటుందో చూపిస్తామని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు సందా ప్రసాద్, మాజీ జెడ్పిటిసి మల్లం వసంత్, జిల్లా నాయకులు బోధ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు,ఘంటసాల గాంధీ , వనమారామకృష్ణ, వీరంకి వెంకటేశ్వరరావు, వీరంకి పుల్లారావు, వెంకటేశ్వర రెడ్డి,చిట్టి బొమ్మ శ్రీను, మాజీ సర్పంచ్, సున్నం వరలక్ష్మి, మాజీ వైస్ ఎంపీపీ సోమ గాని శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పల లలిత కుమారి , మాజీ ఎంపీటీసీ సున్నం సురేష్, క్రిస్టియన్ మైనార్టీ విభాగం ప్రేమ్ కుమార్ , స్టేట్ ఆర్టిఏ సెక్రటరీ తగరం రాంబాబు, ఉప్పల రామ్ పండు, కొప్పుల బాలు, పి సాయి. మొహమాటం మంగరాజు, పి జగన్మోహన్ రెడ్డి, కొప్పుల సత్యనారాయణ, సూరిశెట్టి ఏసు బాబు, కుంజా చిన్న రాముడు, అల్లి లక్ష్మణరావు, నెట్టే శ్రీనివాస్, మౌలాలి, , బొంతు వెంకట్, శామిల్ భాష, ఎం, రాముడు, మలకాల బాబు, వంకా రామకృష్ణ, కంచర్ల పాండు, కొప్పుల ప్రసాద్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

**ఏలూరు,సెప్టెంబర్, 29 :** స్థానిక జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ల గోడౌన్ ను మంగళవారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం యంత్రాలు బి.యులు, సియులు, వివిప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశించారు. అనంతరం పరిశీలన రిజిస్టరులో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంతకం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలో భాగంగా ఈవిఎం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతీయ ఎన్నికల



సంఘం ఆదేశాల మేరకు ఈవిఎం గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించామన్నారు. ఎప్పటి కప్పుడు గౌడౌన్ క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామన్నారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

ఇంచార్చి జిల్లా రెవెన్యూ అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, వివిధ రాజకియ పార్టీలు ప్రతినిధులు సహదేవ అచ్యుతబాబు టిడిపి, వి.స్టాన్లీబాబు, ఎల్.వి. సుభాష్ వైఎస్ఆర్సిపి, కె.శ్రీనివాసరావు, డి.యన్. వి.డి.ప్రసాదు, సిపిఐ (యం), చేకూరి గణపతి బిజెపి, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు..

# ఏలేరు జలాశయంలో 38 లక్షల చేప పిల్లలను విడుదల చేసిన ;ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ.

పాల్గొన్న ప్రత్యేక అధికారి ఏ శ్రీనివాసరావు

జిల్లా మత్స్యశాఖ అధికారి వి కృష్ణారావు.

**ఏలేశ్వరం ;సెప్టెంబరు 29(మీ వార్త విలేఖరి)** పట్టణంలో స్థానిక ఏలేరు జలాశయంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మత్స్య శాఖ అధికారి రాజేంద్ర అద్వర్యంలో , 38 లక్షల చేప పిల్లలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతులు మీదుగా ఏలేరు జలాశయంలో వదిలారు.మత్స్యకారులకు మెరుగైన ఉపాధి అవకాశాలు పెంపొందించుటకు కాకినాడ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లకు చెందిన ప్రభుత్వ మత్స్య విత్తన క్షేత్రంలో తయారైన మేలు రకం చేప పిల్లలను ఏలేరు జలాశయం లో వదిలామని తెలిపారు.ఏలేరు రిజర్వాయర్ లో చేప పిల్లలు విడుదల చేయడం ద్వారా మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని దీని ద్వారా జీవనోపాధి మెరుగు అవుతుందని తెలిపారు ఏలేరు రిజర్వాయర్ లో చేపలు మంచి రుచికి చాలా ప్రసిద్ధి. ఈ చేప పిల్లల విడుదల కార్యక్రమం వలన రిజర్వాయర్ చుట్టుపక్కల ఉన్నటువంటి స్థానిక ప్రజలందరికీ మంచి ప్రోటీన్ ఆహారం లభిస్తుందని



అన్నారు.నిషేధ సమయంలో మత్స్యకారులు జలాశయం లో వేట నిర్వహించరాదని, చిన్న సైజు కన్నువల వేటకు ఉపయోగించరాదని తెలిపారు. నిషేధిత సమయంలో మత్స్యకారుల జీవనోపాధికి ప్రభుత్వంతో చర్చించి ఉపాధి కల్పించే దిశగా పనిచేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఏ శ్రీనివాసరావు. జిల్లా మత్స్యశాఖ అధికారులు వి కృష్ణారావు, కే కరుణాకర్, ఎస్ఎస్సి కోఆర్డినేటర్



సత్యనారాయణ,తాసిల్దార్ కే కీర్తి, ఆప్కాఫ్ వైస్ చైర్మన్ బలసాడి రంగారావు, నాలుగు మండలాల ఎంపీడీవోలు, ఏలేశ్వరం మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, మూది నారాయణస్వామి, బొదిరెడ్డి గోపి, అలమండ చలమయ్య, మామిడి లలిత,మైరాల కనకయ్య, జగటాపు సూరిబాబు, క్రోతు గాంధీ, కోట్ల కృష్ణ, నూకతాటి ఈశ్వరుడు, మత్స్ శాఖ అధికారులు అనురాధాదేవి, నూకరాజు, పలువురు అధికారులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు,

# ఎన్నో వేల కల నెరవేరిన వేళ.

కోనాపురం నుంచి బొర్రా వెళ్లే రహదారికి మహర్దశ.
శంకుస్థాపన చేసిన డా!.సియ్యారి దొన్ను దొర.

**అనంతగిరి,సెప్టెంబర్ 29 ( మీ వార్త )** తమది ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ డా సియ్యారి దొన్ను దొర తెలిపారు.

అల్లూరి జిల్లా అనంతగిరి మండలం కోనాపురం పంచాయతీ నుంచి బొర్ర వరకు 5.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి ఆయన మంగళవారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.రూ. 4.50 కోట్లతో ఈ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా ఎన్నో ఏళ్ల నాటి సమస్యకు దొన్ను దొర.పరిష్కారం చూపారని కోనాపురం గ్రామస్తులు,పెద్దలు తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొంటూ పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దొన్ను దొర..మాట్లాడుతూ ఇది కేవలం కోనాపురం నుంచి బొర్రా కు మాత్రమే అనుసంధానమైన రహదారి కాదని రెండు మండలాలను కలిపి ఇంటర్ లింకు రోడ్డు అన్నారు.అటు అరకువేలి,అనంతగిరి మండలాలను కలిపి ఇంటర్ లింక్ రోడ్డు అన్నారు.ఈ రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో రెండు మండలాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.గతంలో ఎనో ప్రయత్నాలు చేసినా సాధ్యం కాలేదన్నారు.కోనాపురంలో సమావేశం ఏర్పాటు చేసినప్పుడు తమకి ఒక్క రోడ్డు చేసి పెట్టండి అని వారి అభ్యర్థించారని వారి కోరిక నెరవేర్చాలని తపనతో అధికారులతో కొట్లాడి మరి దీన్ని మంజూరు చేయించడం జరిగిందన్నారు.తమది అభివృద్ధి చేసే ప్రభుత్వమని దొన్ను దొర ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఒకపక్క సంక్షేమానికి మరోపక్క అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తుందన్నారు.ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,యువనాయకులు నారా లోకేష్,అడుగులు వేస్తున్నారన్నారు.ఈ సందర్భంగా ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యంగా





కోనాపురం బొర్ర ప్రజల తరఫున ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు.గిరిజన ప్రాంతంలో మిగిలిన రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు,ఉపాధ్యక్షుడు మజ్జి భీమరాజు,ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీ భీమవరపు గంగులు,మాజీ సర్పంచ్ వీరమాల ఈశ్వరరావు,మాజీ సర్పంచ్ జన్ని అప్పారావు, క్లస్టర్ ఇంచార్జి పాంగి సందీప్ కుమార్,క్లస్టర్ ఇంచార్జి జన్ని భాస్కరరావు,అరకు

## కొత్త పట్టిసం పీఏసీఎస్ మహాజనసభ

చైర్ పర్సన్ పూడి వెంకట్రావు



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 29** కొత్త పట్టిసం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) మహాజనసభ చైర్పర్సన్ పూడి వెంకట్రావు మంగళవారం నిర్వహించారు.షేరుధనం నిల్వ: రూ.1.80 కోట్లు (ఆగస్టు 31 నాటికి) మొత్తం అప్పులు: రూ.23 కోట్లు కొత్త రుణాల మంజూరు (ఏప్రిల్ 1 - ఆగస్టు 31, 2026) రూ.70.11 లక్షలుదీర్ఘకాలిక అప్పులు రూ.90.76 లక్షలు వ్యాపారం సంఘం ద్వారా రూ.68 లక్షల ఎరువుల వ్యాపారం నిర్వహణ. డివిడెండ్ ప్రకటన 2018--19 నుండి 2024--25 వరకు ఆర్జించిన నికర లాభాల నుంచి సభ్యుల షేరుధనంపై రూ.7,71,861 డివిడెండ్ చెల్లించనున్నట్లు సీఈఓ కొల్లు యువ చంద్రశేఖర్, డైరెక్టర్లు సందక గణపతి నాగేశ్వరరావు, మొగలతుర్తి నాగ గణపతి కృష్ణారావు, సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సొసైటీల ర్యాంకింగ్‌లో కృష్ణారావుపేట సొసైటీ రాష్ట్ర స్థాయిలో 31వ స్థానం (మరియు జిల్లా స్థాయిలో 8వ స్థానం) సాధించడంపై హర్షం

(పి ఏ సి ఎస్ ) అధ్యక్షుడు కొణతల ప్రసాద్



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 29** కృష్ణారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి ఏ సి ఎస్ ) లో అధ్యక్షుడు కొణతల ప్రసాద్ అధ్యక్షతన మంగళవారం త్రైమాసిక మహాజనసభ ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘానికి సంబంధించిన జమా ఖర్చుల వివరాలను సభ్యులకు వివరించిన అధ్యక్షుడు, అందరి సహకారంతో ఇప్పటివరకు ?15 కోట్ల డిపాజిట్లు సమీకరించినట్లు తెలిపారు. ఆడిట్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సభ్యులకు డివిడెంట్ లాభ శాతం పంపిణీ చేస్తామని ప్రకటించారు. సొసైటీల ర్యాంకింగ్‌లో కృష్ణారావుపేట సొసైటీ రాష్ట్ర స్థాయిలో 31వ స్థానం (మరియు జిల్లా స్థాయిలో 8వ స్థానం) సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందని, సంఘం లాభాల్లో రైతులకు భాగస్వామ్యం కల్పించే దిశగా సొసైటీ నిరంతరం శ్రమిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు, డైరెక్టర్లు ఎదురేసి వీర వెంకట్రావు మిరియల చంటి సొసైటీ కార్యదర్శి డి. దుర్గాప్రసాద్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు బీజేపీ మహిళా మోర్చా సన్మానం



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 29 (మీ వార్త ప్రతినిధి)** బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా పట్టణంలోని 19,20,21 వార్డుల్లోని ఆరు అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు గోకా మహాలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం అంగన్వాడి టీచర్లు, ఆయాలకు వారి సేవలకు గుర్తింపుగా ఘనంగా సన్మానం చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈతకోట తాతాజీ మాట్లాడుతూ చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు అంగన్వాడి టీచర్లు అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. సమాజంలో వారి పాత్ర ఎంతో కీలకం అని చెప్పారు. బిజెపి రాష్ట్ర యువమోర్చా ఉపాధ్యక్షురాలు పైడికొండల సింధు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందన్నారు. మహిళా శిశు సంక్షేమానికి అంగన్వాడీ వ్యవస్థ వెన్నుముక లాంటిదని తెలిపారు. బిజెపి మహిళా మోర్చా తరఫున వారిని సన్మానించడం గర్వంగా ఉందన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను మాట్లాడుతూ ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్షోత్సవాల్లో భాగంగా అంగన్వాడీలను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. వారి సేవలను బిజెపి ఎల్లప్పుడు గుర్తిస్తుందని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, ఓబీసీ జోనల్ ఇంచార్జ్ ఆయనం బాలకృష్ణ, మహిళా మోర్చా నాయకురాళ్లు తడాల సూర్యకుమారి, గంట వెంకటలక్ష్మి, ఎన్నిటి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిలిపివేసిన ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించండి

ప్రత్తిపాడు మండల వాసులు.




**ప్రత్తిపాడు, సెప్టెంబరు 29(మీ వార్త విలేకరి)** కాకినాడ డిపో నుంచి శాంతి ఆశ్రమం వరకు నడిచే ఆర్టీసీ బస్సు సర్వీసులను అర్ధాంతరంగా వారం రోజులు పైగా నిలిపివేయడంతో ప్రత్తిపాడు మండలం శాంతి ఆశ్రమం వాకపల్లి, చింతలూరు, గజ్జనపూడి, శరభవరం, మరియు పరిసర గిరిజన గ్రామాల వెంకటనగరం, తోటపల్లి, పోదురుపాక పాండవుల పాలెం, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు లేక ఉద్యోగులు, మహిళలు మరి ముఖ్యంగా స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే విద్యార్థుల చదువులు పాడవుతున్నాయని, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఏలేశ్వరం డిపో మేనేజర్‌కు పలుమార్లు వినతులు అందించినా పట్టించుకోవడం లేదని ప్రయాణికులు మండిపడుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి నిలిపివేసిన బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112

# నల్లమల నుంచి న్యాయస్థానానికి...

**కష్టాలను మెట్లుగా చేసుకున్న పాలుట్ల యువ అడ్వొకేట్ "నేనావత్ అశోక్ నాయక్" విజయగాథ**

**ఎర్రగొండపాలెం : సెప్టెంబర్ 30(మీ వార్త జిల్లా ప్రతినిధి)**మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం మండలం నల్లమల అటవీ ప్రాంతంలోని మారుమూల పాలుట్ల గ్రామం నుంచి మొదలైన ఓ యువకుడి ప్రయాణం నేడు న్యాయస్థానం వరకు చేరింది. ఎన్నో కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు, పరిమిత అవకాశాలను ఎదుర్కొంటూ కష్టపడి చదివి అడ్వొకేట్‌గా ఎదిగిన ఈ యువకుడి జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. అయితే అతని విజయానికి ప్రత్యేకత కేవలం న్యాయవాదిగా ఎదగడంలోనే లేదు. తనను తీర్చిదిద్దిన సమాజం పట్ల మానవీయ బాధ్యతతో ముందుకు సాగడంలో ఉంది.

**కష్టాల మధ్య మొదలైన చదువు**

నల్లమల అటవీ ప్రాంతంలో జీవితం అంత సులభం కాదు. విద్యా సౌకర్యాలు, రవాణా, ఆర్థిక పరిస్థితులు వంటి అనేక అంశాలు చదువుకు సవాళ్లుగా నిలుస్తాయి. అలాంటి పరిస్థితుల్లో పెరిగిన ఈ యువకుడు మాత్రం చదువును ఎప్పుడూ వదులుకోలేదు.
కుటుంబ పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా, తన లక్ష్యాన్ని మాత్రం మార్చుకోలేదు. ఎదురైన ప్రతి సమస్యను అధిగమిస్తూ విద్యాభ్యాసాన్ని కొనసాగించాడు. కష్టం ఎదురైతే వెనక్కి తగ్గకుండా.. అదే కష్టాన్ని విజయానికి మెట్టుగా మార్చుకున్నాడు.

**న్యాయవృత్తి వైపు అడుగులు**

సాధారణ విద్య నుంచి న్యాయ విద్య వరకు సాగిన అతని ప్రయాణం సులభమైనది కాదు. అయితే సమాజంలో సాధారణ ప్రజలు ఎదుర్కొనే సమస్యలను దగ్గరగా చూసిన అనుభవం అతన్ని న్యాయవృత్తి వైపు నడిపించింది. చట్టం గురించి అవగాహన లేక అనేకమంది పేదలు, గ్రామీణ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోలేకపోతున్న పరిస్థితులు అతనిపై ప్రభావం చూపాయి. దీంతో న్యాయ విద్యను అభ్యసించి, న్యాయవాదిగా ప్రజలకు అండగా నిలవాలనే లక్ష్యాన్ని ఏర్పరుచుకున్నాడు.

**కోర్టులో అడ్వొకేట్‌గా...**

నేడు ఆ లక్ష్యం సాకారమైంది. న్యాయస్థానంలో అడ్వొకేట్‌గా విధులు నిర్వహిస్తూ ప్రజల తరఫున తన వాదనలు వినిపిస్తున్నాడు.
అయితే న్యాయవృత్తిని కేవలం సంపాదనకు సంబంధించిన వృత్తిగా కాకుండా బాధ్యతగా, సేవగా చూడటం అతని ఆలోచనా విధానంలో ప్రధాన అంశం. తన వద్దకు వచ్చే వ్యక్తి సమస్యను ముందుగా ఒక మనిషి సమస్యగా అర్థం చేసుకోవాలన్న దృక్పథంతో ముందుకు సాగుతున్నాడు.

**చట్టం తెలియని వారికి అండగా...**

గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో అనేకమంది ప్రజలకు తమ చట్టపరమైన హక్కులపై పూర్తిస్థాయి అవగాహన ఉండకపోవచ్చు. సమస్య వచ్చినప్పుడు ఎవరిని సంప్రదించాలి? తమకు ఉన్న హక్కులు ఏమిటి? న్యాయపరంగా ఎలాంటి మార్గాలు ఉన్నాయి? అనే విషయాలు తెలియక ఇబ్బందులు పడుతుంటారు. ఇలాంటి వారికి న్యాయపరమైన విషయాలను సులభంగా అర్థమయ్యేలా వివరించడం, వారి భయాన్ని తొలగించడం, సరైన మార్గాన్ని చూపించడం అవసరం. న్యాయం అంటే కేవలం కోర్టులో వాదించడం మాత్రమే కాదు.. న్యాయం కోసం వచ్చిన మనిషికి ధైర్యం ఇవ్వడం కూడా అనే మానవీయ దృక్పథంతో అతను ముందుకు సాగుతున్నాడు.

**నల్లమల నేర్పిన మానవత్వం**

అతని వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో నల్లమల జీవితం కీలక పాత్ర పోషించింది. చిన్ననాటి నుంచి ఎదురైన కష్టాలు సహనాన్ని నేర్పాయి. గ్రామీణ ప్రజల జీవన పరిస్థితులు ఇతరుల బాధను అర్థం చేసుకునే మనసును పెంచాయి. అందుకే నేడు న్యాయస్థానంలో అడ్వొకేట్‌గా ఉన్నప్పటికీ తన మూలాలను మరిచిపోలేదు. నల్లమల అతనికి కేవలం పుట్టిన ప్రదేశం కాదు.. జీవితాన్ని నేర్పిన పాఠశాల.

**ఒకరి విజయం.. ఎందరికో స్ఫూర్తి**

పాలుట్ల వంటి మారుమూల గ్రామం నుంచి ఒక యువకుడు న్యాయవాదిగా ఎదగడం ఆ ప్రాంత యువతకు కొత్త ఆశను కలిగించే అంశం. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టిన పిల్లలకు కూడా పెద్ద లక్ష్యాలను సాధించే సామర్థ్యం ఉందని ఈ ప్రయాణం తెలియజేస్తోంది.
ఒకరి విజయం అక్కడితో ఆగిపోకూడదు. అది మరొకరి కలకు బీజం కావాలి. ఒక యువకుడు చదివి ఎదిగితే, అతన్ని చూసి మరొక పదిమంది చదువుపై దృష్టి పెట్టాలి. అదే నిజమైన విజయానికి అర్థం.

**యువతకు బలమైన సందేశం**

ఈ యువ అడ్వొకేట్ జీవితం యువతకు ఒక స్పష్టమైన



సందేశాన్ని అందిస్తోంది. పుట్టిన ప్రదేశం మన భవిష్యత్తును నిర్ణయించదు. పరిస్థితులు మన గమ్యాన్ని నిర్ణయించవు. పట్టుదల, క్రమశిక్షణ, విద్య, శ్రమ ఉంటే మనమే మన భవిష్యత్తును నిర్మించుకోవచ్చు.
అదే సమయంలో వ్యక్తిగతంగా ఎదగడం మాత్రమే కాకుండా, ఎదిగిన తర్వాత సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఆలోచన కూడా అవసరం. ఈ రెండు అంశాల సమ్మేళనమే అతని ప్రయాణానికి ప్రత్యేకతను ఇస్తోంది.

**పాలుట్ల నుంచి వెలిగిన ఆశాకిరణం**

నల్లమల అడవుల మధ్య ప్రారంభమైన ఒక బాలుడి ప్రయాణం నేడు న్యాయస్థాన గడప వరకు చేరింది. అతని చేతిలో న్యాయపుస్తకం ఉండొచ్చు.. భుజాలపై అడ్వొకేట్ గౌన్ ఉండొచ్చు.. కానీ అతని ప్రయాణానికి అసలైన బలం మాత్రం కష్టాల నుంచి వచ్చిన అనుభవం, చదువు ద్వారా పొందిన జ్ఞానం, సమాజం పట్ల ఉన్న మానవీయ దృక్పథం.
పాలుట్ల నుంచి వెలుగులోకి వచ్చిన ఈ యువ అడ్వొకేట్ కథ ఒక వ్యక్తి విజయగాథగా మాత్రమే కాకుండా, నల్లమల ప్రాంతంలోని యువతకు ఒక ఆశాకిరణంగా నిలుస్తోంది.
కష్టాలు ఎంత ఉన్నా లక్ష్యం ఉంటే గమ్యం చేరుకోవచ్చు...
ఎదిగిన తర్వాత సమాజాన్ని మరచిపోకుండా ముందుకు సాగితే ఆ విజయానికి మరింత విలువ చేకూరుతుంది.

# వేస్ట్ టు వండర్‌పై విద్యార్థులకు మున్సిపల్ అధికారుల అవగాహన

**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 28 ( మీ వార్త ప్రతినిధి ):** స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా జంగారెడ్డిగూడెం బాలికల జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు "వేస్ట్ టు వండర్" కార్యక్రమంపై మున్సిపల్ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఇంటి నుంచి, పాఠశాల నుంచి వెలువడే వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారవేయకుండా వాటిని తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. పనికిరాని వస్తువులను సృజనాత్మకంగా ఉపయోగించుకుని అలంకరణ వస్తువులు, కళాకృతులు వంటి వాటిని తయారు చేయవచ్చని విద్యార్థులకు



వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పునర్వినియోగం మరియు రీసైక్లింగ్‌పై విద్యార్థులు అవగాహన పెంపొందించుకుని తమ కుటుంబ సభ్యులు, పరిసర ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని అన్నారు. వ్యర్థాలను చెత్తగా కాకుండా వనరులుగా చూడాలి -- వేస్ట్‌ను వండర్‌గా మార్చాలి" అనే సందేశంతో ప్రతి విద్యార్థి స్వచ్ఛతలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ , బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జి ప్రశాంతి, శానిటరీ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్కాపురంలో నేడు భారీ డ్రోన్ షో

**సాయంత్రం 6.30 గంటలకు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహణ**

**మార్కాపురం : సెప్టెంబర్ 30 (మీ వార్త జిల్లా ప్రతినిధి)** రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించిన ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ ప్లాన్పై ప్రజల్లో అవగాహన కల్పించేలా మార్కాపురంలో మంగళవారం భారీ డ్రోన్ షో నిర్వహించనున్నారు. సాయంత్రం 6.30 గంటలకు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరగనుంది. రాయలసీమలో ఉద్యానవన రంగాన్ని మరింత విస్తరించి, రైతులకు మెరుగైన ఆదాయ అవకాశాలు కల్పించడంతో పాటు ఉపాధి అవకాశాలను పెంచే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిపాదించిన సమగ్ర ప్రణాళికను డ్రోన్ షో ద్వారా వినూత్న రీతిలో ప్రజలకు చూపించనున్నారు. రంగురంగుల డ్రోన్ల సమన్వయంతో రాయలసీమ భవిష్యత్ ఉద్యానవన రూపురేఖలను ఆకాశంలో ఆవిష్కరించనున్నారు.

**లక్ష కోట్లతో సమగ్ర ఉద్యానవన ప్రణాళిక**

2026--2029 మధ్య మూడు విడతల్లో అమలు చేయనున్న ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడితో ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను రూపొందించినట్లు కలెక్టర్ ఎం.విజయ సునీత తెలిపారు. రాయలసీమలో ఉద్యానవన ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, రైతులకు మార్కెట్ అనుసంధానం కల్పించడం, ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలకు ప్రణాళికలో ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

**201 క్లస్టర్లలో ఉద్యానవన అభివృద్ధి**

రాయలసీమ పరిధిలోని 10 జిల్లాల్లో 201 క్లస్టర్లను అభివృద్ధి చేయడం ద్వారా ఉద్యానవన రంగాన్ని విస్తృత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యం పెట్టుకున్నారు. అదనంగా 6



లక్షల హెక్టార్లలో కొత్తగా తోటల విస్తరణ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో అమలైతే సుమారు 9.6 లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనం చేకూరడంతో పాటు 49.3 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని కలెక్టర్ విజయ సునీత వివరించారు.

**ఆకాశంలో రాయలసీమ భవిష్యత్ చిత్రం**

మార్కాపురం వేదికగా నిర్వహించనున్న డ్రోన్ షోలో వందలాది రంగురంగుల డ్రోన్లతో ఉద్యానవన రంగం, రైతు సంక్షేమం, ఆధునిక వ్యవసాయ విధానాలు, రాయలసీమ అభివృద్ధి వంటి అంశాలను ఆకట్టుకునే దృశ్యరూపంలో ప్రదర్శించనున్నారు. సాంకేతికత, వ్యవసాయం, ఉద్యానవనం కలిసిన భవిష్యత్ రాయలసీమ ఎలా ఉండబోతుందో ప్రజలకు అర్థమయ్యేలా ఈ ప్రదర్శనను రూపొందించారు.

**ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలి**

డ్రోన్ షోను ప్రజలు, యువత, రైతులు అధిక సంఖ్యలో వీక్షించాలని కలెక్టర్ విజయ సునీత కోరారు. ముఖ్యంగా యువతలో సాంకేతికతపై ఆసక్తిని పెంచడంతో పాటు, రాయలసీమలో ఉద్యానవన రంగానికి ఉన్న భవిష్యత్ అవకాశాలను ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు.
మొత్తంగా మార్కాపురం జెడ్పీ బాలుర పాఠశాల ప్రాంగణంలో జరిగే ఈ భారీ డ్రోన్ షో రాయలసీమ ఉద్యానవన భవిష్యత్‌ను ఆకాశంలో ఆవిష్కరించే వినూత్న కార్యక్రమంగా నిలవనుంది.

## ప్రశాంతంగా ముగిసిన ఎస్ ఎం సి ఎన్నికలు



**పుల్లలచెరువు, సెప్టెంబర్ 29 (మీ వార్త )** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ ఎం సి ఎన్నికలు మంగళవారం నాడు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం 62 పాఠశాలలకు గాను 58 పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించి చైర్మన్ మరియు వైస్ చైర్మన్ లను ఎన్నుకోవడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారులు ఎం వెంకట భాస్కర్, ఎం జె ఇందిరా ప్రసాద్ లు తెలిపారు. కాగా రంగన్నపాలెం, చాపల మడుగు, ఎం ఎర్రబాలెం లలోని ప్రాథమిక పాఠశాలలు మరియు ఆర్ ఉమ్మడివరం లోని ప్రాథమికోన్నత పాఠశాల, ఈ నాలుగు పాఠశాలల్లో కోరం లేని కారణంగా ఎన్నికలు వాయిదా పడినట్లు వారు తెలిపారు.

## అరచేతుల్లో డిమాండ్లు రాసి అర్థిస్తున్నాం

**మా జీవితరేఖలు మార్చండి**

**వైద్య ఆరోగ్య కాంట్రాక్టు ఉద్యోగులు వినూత్న నిరసన**




**కుక్కునూరు,సెప్టెంబర్ 29 (మి వార్తా ప్రతినిధి)** కుక్కునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు భోజన విరామ సమయంలో, జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వైద్య, ఆరోగ్య శాఖ లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు తమ అరచేతుల్లో తమ న్యాయమైన డిమాండ్లు రాసి ప్రదర్శిస్తూ శాంతియుత నిరసన తెలిపారు. ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షులు సున్నం. శ్రీరాములు దొర మాట్లాడుతూ జాతకంలో జీవితరేఖ ఎలా ఉంటుందో తెలీదు కానీ.. తమ బ్రతుకు రేఖను ప్రభుత్వమే మార్చాలని, ప్రభుత్వం పైన మాకు నమ్మకం, విశ్వాసం ఉందని అంటూ వినూత్న నిరసనకు దిగారు. మా చేతులతో రోజూ ప్రజలకు సేవ చేస్తున్నామని అదే చేతుల్లో ఇప్పుడు డిమాండ్లు రాసి మా బ్రతుకు కోసం అర్థిస్తున్నాం అంటూ వారు తమ ఆవేదనను వ్యక్తంచేశారు. గత కొన్నేళ్లుగా మేము పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు. చాలీచాలని జీతాలతో పిల్లల చదువులు, కుటుంబ పోషణ భారంగా మారింది. ప్రభుత్వం మా అరచేతిలోని రాతలను చూసైనా,మా జీవితరేఖలను మార్చాలని కోరుతున్నాం" అని అన్నారు. మా డిమాండ్లు ప్రభుత్వం దయతో తీర్చేంతవరకు మా శాంతియుత నిరసన ఉంటుందని ఆయన అన్నారు. ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యురాలు కొమరం ముత్యలమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన 30 రోజుల గడువు ఇక్క నాలుగు రోజు మాత్రమే ఉందాని, ఈలోగ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేసి కూటమి ప్రభుత్వం పుణ్యం కట్టుకోండి మహా ప్రభు అంటూ,ఏజెన్సీ ప్రాంతంలో ఎమ్.ఎస్.జి.ఓ. నెం: 68 పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ రమేష్, ఎమ్. కన్నమ్మ, పి.కృష్ణవేణి, పి నాగరాజు పాల్గొన్నారు.

## శ్రీ ప్రకాష్ లో రోటరాక్టు క్లబ్స్ ఆఫ్ యంగ్ లీడర్స్ మరియు సబల నూతన కార్యవర్గ బాధ్యతలు స్వీకరణ



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,సెప్టెంబరు 29 :** శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల నందు రోటరాక్టు క్లబ్స్ ఆఫ్ యంగ్ లీడర్స్ అండ్ సబల నూతన కార్య వర్గం మంగళవారం పదవీ బాధ్యత స్వీకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. అధ్యక్షులుగా రోటరాక్టర్ జి సిద్ధూ, రోటరాక్టర్ కె వసు దీపిక, కార్యదర్శులుగా ఎమ్ కృతిక, కె ప్రశాంత్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ క్లబ్, తుని అధ్యక్షులు రోటేరియన్ బి జగదీష్, కార్యదర్శి రోటేరియన్ సిహెచ్ మంగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ... యువత సేవా కార్యక్రమాలలో మమేకమవ్వాలనే ఈ రోటరాక్టు క్లబ్బులను ప్రోత్సహిస్తున్నామని, గత సంవత్సరం శ్రీ ప్రకాష్ రోటరాక్టు క్లబ్ ద్వారా పోలియో నిర్మూలన కోసం లక్ష రూపాయలు విరాళమివ్వడం ఈ రోటరాక్టు సభ్యుల సేవానిరతికి ప్రతిబింబమని తెలిపారు. శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ... తమ విద్యార్థులు రోటరాక్టు క్లబ్ ద్వారా సమాజానికి అవసరమైన సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, విద్యార్థులు నిస్వార్థమైన సేవ చేయాలని, అందుకు రోటరాక్టు ఒక మార్గంగా ఎంచుకోవడం ద్వారా గొప్ప తృప్తి పొందుతారని, సభ్యులు ఈ క్లబ్ ద్వారా సేవలు చేస్తూ తమలో నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుని రోటరీ క్లబ్ సభ్యులు, రొటరాక్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అరట్లకోట ఎంపిపి స్కూల్లో ఏకగ్రీవంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,, సెప్టెంబరు 29 :** మండలంలోని అరట్లకోట ఎంపిపి స్కూల్లో మంగళవారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. స్కూల్ కమిటీ ఛైర్మన్ గా బొండాడ సీత, వైస్ ఛైర్మన్ గా బొడ్డపాటి మధుబాబు, కమిటీ సభ్యులుగా మలకా ఆశాజ్యోతి, సీకోలు బేబీ రాణి, నెలపర్తి సుకన్య, నెలపర్తి చిన్నారి, మారెళ్ళ భవానీ, సాకా తేజశ్రీ, సాకా రత్నమాల, చిట్టిమూరి దుర్గ, మలకా సత్యనారాయణమ్మ, పులగపూరి దేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కమిటీ సభ్యులుగా ఎన్నికైన నూతన కమిటీని తెలుగుదేశం పార్టీ అరట్లకోట గ్రామ శాఖ అధ్యక్షులు కట్టా శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు కుందూరు కుమార్, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల గణేష్, బిజెపి నాయకులు వేముల వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బద్దా నాగలక్ష్మి, ఉపాధ్యాయులు అనుకుల కామేశ్వరి, డి కుమారి తదితరులు పాల్గొన్నారు.